# విలేకరులు కావలెను

తెలంగాణ వాణి

తెలంగాణ వ్యాప్తంగా అన్ని జిల్లాలు, నియోజకవర్గాలు, మండలాల వారిగా విలేకర్లు కావలెను.
పొలిటికల్, ప్రజాసమస్యలు, అక్రమాలపై వార్త రాసే పట్టు కలిగిన వారికి మొదటి ప్రాధాన్యత ఇవ్వబడును

9703247143



TELANGANA VANI TELUGU DAILY

R N I No. APTEL/2012/53127

# తెలంగాణ వాణి

తెలుగు దినపత్రిక

తెలంగాణ వాణి TV
THE VOICE OF TELANGANA
ఎడిటర్ జేరిపోతుల సంపత్
9912758107

సంపుటి: 16 | సంచిక : 118 | గురువారం 27. 8. 2026 | ఎడిటర్: జేరిపోతుల సంపత్ | కరీంనగర్ | పేజీలు 8 | వెల: 5.00


## అమెరికా చదువులపై విద్యార్థుల్లో అనాసక్తి



4

- ఉద్యోగార్థుల్లోనూ పెరుగుతున్న నిరాశ
- ఆంక్షలతో విసుగెత్తుతున్న భారతీయులు
- చదువుల కోసం వెళ్లేవారి సంఖ్య తగ్గుదల

## తెలంగాణ మోడల్‌లో కులగణన

- జనగణనలో కులగణన విధానం సరిగా లేదు
- ప్రశ్నావళి మార్పేందుకు అఖిలపక్షం ఏర్పాటు
- ప్రధాని మోడీకి రాహుల్, ఖర్గేల లేఖ



4

## భవిష్యత్ తరానికి బాధ్యతలు అప్పగించాలి



4

- గడ్కరీ వ్యాఖ్యలతో రాజకీయ కలకలం
- కేంద్రంలో కొత్త తరానికి అవకాశం ?



# తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2.0 సమర్థవంతంగా నిర్వహించాలి

### ప్రజా భవన్‌లో కార్యాచరణ ప్రణాళికలపై కేబినెట్ సబ్-కమిటీ సమావేశం

- రాష్ట్రానికి భారీగా పెట్టుబడులను ఆకర్షించేలా పటిష్టమైన కార్యాచరణ ప్రణాళికను అమలు చేయాలి
- ప్రజాభవన్‌లో ప్రత్యేక వార్ రూమ్ ఏర్పాటు చేయడంతో పాటు, నిపుణులు, కీలక అధికారులతో కమిటీలను ఏర్పాటు చేయాలి
- గత గ్లోబల్ సమ్మిట్‌లో కుదిరిన అవగాహన ఒప్పందాల పురోగతిని సమగ్రంగా సమీక్షించాలి
- పెట్టుబడుల వాస్తవ కార్యరూపంపై ప్రత్యేక దృష్టి పెట్టాలి
- దేశీయంగా, అంతర్జాతీయంగా విస్తృత రోడ్‌షోలు నిర్వహించి పెట్టుబడిదారులను తెలంగాణకు ఆహ్వానించాలి.
- సమ్మిట్‌కు సంబంధించిన ప్రతి పనిని నిర్దేశిత కాలపరిమితిలో పూర్తి చేస్తూ,
- ఏర్పాట్లపై నిరంతర సమీక్షలు నిర్వహించాలని అధికారులను ఆదేశం
- తెలంగాణను ప్రపంచ పెట్టుబడులకు అత్యుత్తమ గమ్యస్థానంగా నిలిపి
- రాష్ట్ర ఆర్థిక ప్రగతికి కొత్త ఊపునివ్వడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం.
- పాల్గొన్న మంత్రులు ఉత్తమ్, శ్రీధర్ బాబు,సీఎస్

ఝహైదరాబాద్ తెలంగాణ వాణి)

# ప్రజల ఆస్తులను రాత్రికి రాత్రే నిషేధిత జాబితాలో పెట్టారు

### మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీశ్‌రావు

- "గతంలో కేసీఆర్.. ప్రజలు కేంద్రంగా పాలన సాగించారు.
- కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం భూములు కేంద్రంగా పాలన సాగిస్తోంది.
- కేసీఆర్ సీఎం కాగానే.. ముందుగా ప్రజల సమస్యలపై దృష్టి సారించారు.
- తాగునీరు, విద్యుత్, హైదరాబాద్‌లో ట్రాఫిక్ వంటి సమస్యలపై దృష్టిపెట్టి పరిష్కరించారు.
- వరి దిగుబడిలో పంజాబ్‌ను అధిగమించి తెలంగాణ నంబర్‌వన్‌గా నిలిచింది.
- కేసీఆర్ ప్రతి ఆలోచన పేదల సంక్షేమం కోణంలోనే చేశారు.
- కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం ఎక్కడ భూములున్నా.. వెంటనే అమ్మేస్తోంది.
- రెండున్నరేళ్లలో రూ.30వేల కోట్ల విలువైన భూములు అమ్మారు.
- భవిష్యత్‌లో ప్రభుత్వ అవసరాలకు కూడా లేకుండా భూములు అమ్ముతున్నారు.
- ఇప్పుడు ప్రజల భూములను కూడా 22ఏలో చేర్చి ఇబ్బందిపెడుతున్నారు.
- ప్రజల నుంచి భూములు సేకరించి తన అనుచరులకు కట్టబెడుతున్నారు"



## నా బిడ్డ ప్లాన్-బి ఏంటో నాకు తెలియదు

- కాంగ్రెస్ సీనియర్ నేత కొండా మురళి
- ప్రజాభవన్‌లో డిప్యూటీ సీఎం, మంత్రి ఉత్తమ్, ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి, కొండా మురళి సమావేశం
- "కొండా సురేఖ అంశం, తాజా రాజకీయ పరిణామాలపై ఈ సమావేశంలో చర్చించలేదు.
- సోనియాగాంధీ, రాహుల్, ప్రియాంకపై సంపూర్ణ విశ్వాసం ఉంది.
- మా కుమార్తె సుస్మిత వ్యాఖ్యలతో మాకు సంబంధం లేదు.
- నా బిడ్డ ప్లాన్-ఎ ప్రకారం వ్యాఖ్యలు చేసింది.
- ప్లాన్-బి ఏమిటో నాకు తెలియదు.
- క్రమశిక్షణ కమిటీ నిర్ణయం వెలువడే వరకు ఏమీ మాట్లాడను'



## యూరియా మోత.. నేల ఆరోగ్యానికి ముప్పు



- ఎరువుల ధరల్లో అసమతుల్యతపై మంత్రి తుమ్మల ఆందోళన

ఎరువుల ధరల్లో ఉన్న తీవ్ర వ్యత్యాసం కారణంగా రైతులు తక్కువ ధరకు లభించే యూరియా వైపు మొగ్గుచూపుతున్నారని, దీనివల్ల పంటలకు సమతుల్య పోషకాలు అందక నేల ఆరోగ్యం క్షీణిస్తోందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆందోళన వ్యక్తం చేశారు.



## కోదాడ వద్ద ఘోర రోడ్డు ప్రమాదం.. ఆరుగురి మృతి

- సూర్యాపేట జిల్లా కోదాడ మండలం ద్వారకుంట శివారులో ఘోర రోడ్డు ప్రమాదం
- హైదరాబాద్ నుంచి ఏలూరు వెళ్తున్న ప్రైవేటు ట్రావెల్స్ బస్సు.
- ఆగి ఉన్న లారీని వెనుక నుంచి ఢీ,
- ఈ ఘటనలో ఆరుగురు అక్కడికక్కడే మృతి
- 20 మందికి తీవ్ర గాయాలు
- ప్రమాద సమయంలో బస్సులో 42 మంది ప్రయాణికులు
- మృతుల్లో ఐదుగురు మహిళలు, ఒక పురుషుడు ఉన్నారు.
- ఘటనపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దిగ్భ్రాంతి
- పట్ల ఏపీ ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్, రవాణాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి దిగ్భ్రాంతి





## సీజేపీ నిరసనల తర్వాత.. ఇన్‌స్టాలో పెరిగిన మోదీ, రాహుల్ క్రేజ్



హైదరాబాద్ తెలంగాణ వాణి)
దిల్లీలో ఇటీవల జరిగిన కాక్రోచ్ జనతా పార్టీ నిరసన అనంతరం జెన్‌జీకి దగ్గరకావడానికి కేంద్ర ప్రభుత్వం పలు చర్యలు తీసుకుంది. విద్యార్థులను ఉద్దేశించి ప్రధాని మోదీ ) ఇన్‌స్టాగ్రామ్‌లో పలు వీడియోలు షేర్ చేశారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ సైతం 'ఆస్క్ మీ ఎనీథింగ్' సెషన్‌లలో పాల్గొన్నారు. విద్యార్థులతో మాట్లాడిన వీడియోలను ఇన్‌స్టాలో పోస్ట్ చేశారు. పలువురు కేంద్రమంత్రులు కూడా యువతతో మమేకమవ్వడానికి ఆసక్తి చూపించారు. దీని ఫలితం ఇన్‌స్టాగ్రామ్‌లో కనిపించినట్లు 'డేటా బిగిన్స్' అనే సంస్థ నివేదికలు వెల్లడించాయి. ఈ సమయంలో ప్రధాని మోదీ, రాహుల్ గాంధీల ఇన్‌స్టా ఎంగేజ్‌మెంట్ రేట్స్ భారీగా పెరిగినట్లు తెలిపాయి. నిరసనలకు ముందు.. జులై 20 తర్వాత గణాంకాలను క్రోడీకరించి ఈ డేటాను వెలువరించాయి. నివేదికల ప్రకారం.. ఇన్‌స్టాగ్రామ్‌లో మోదీ ఎంగేజ్‌మెంట్ రేట్ నిలిచారు. నిర్ణీత సమయంలో వీరు వరుసగా వీడియోలు షేర్ చేయడంతో అగ్ర నేతల ఖాతాలకు ఆదరణ బాగా పెరిగినట్లు తెలుస్తోంది. వీరితో పాటు వీరి పార్టీ ఖాతాల వ్యూస్ సైతం పెరగడం గమనార్హం. ఈ నిర్ణీత కాలంలో ప్రధాని నరేంద్ర మోదీ ఖాతాను ఎక్కువ మంది వీక్షించారు. దీంతో ఆయన ఒక్కో పోస్టుకు ఎంగేజ్‌మెంట్ 1,190,000 నుంచి 4,630,000లకు పెరిగింది. మునుపటి స్థాయి కంటే ఇది దాదాపు 3.9 రెట్లు ఎక్కువ. రాహుల్ గాంధీ ఖాతా వీక్షణల్లోనూ గణనీయమైన పెరుగుదల కనిపించింది.

## తెలంగాణ అసెంబ్లీలో 'ఎథిక్స్' రచ్చ

### కౌశిక్ రెడ్డి వ్యవహారంపై చర్యలకు కమిటీ రెడీ!



హైదరాబాద్ తెలంగాణ వాణి)
తెలంగాణ శాసనసభ నైతికత (ఎథిక్స్) కమిటీ కీలక సమావేశం ఈనెల 29న ఉదయం 11 గంటలకు అసెంబ్లీ భవనంలోని కమిటీ హాల్‌లో జరగనుంది. బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, కడియం శ్రీహరిపై చేసిన అనైతిక ప్రవర్తన, అనుచిత వ్యాఖ్యల వ్యవహారంపై ఈ భేటీలో కమిటీ విచారణ జరపనుంది. గత అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల సందర్భంగా కడియం శ్రీహరిపై పాడి కౌశిక్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు, ప్రవర్తించిన తీరుపై అధికార పక్షం తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. దీంతో ఈ వ్యవహారాన్ని సమగ్ర విచారణ కోసం స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ నైతికత కమిటీకి సమీక్షకు పంపించారు. ఈ మేరకు విచారణను వేగవంతం చేస్తూ, శాసనసభ కార్యదర్శి రేండ్ల తిరుపతి ఈ సమావేశానికి సంబంధించి అధికారికంగా లేఖ జారీ చేశారు.

తెలంగాణ వాణి
తెలుగు దినపత్రిక



# నిరుద్యోగ యువతకు అండగా ఉంటా

## ప్రజల గొంతుకను శాసనమండలిలో వినిపిస్తా

### జనసేన ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ గడల శ్రీనివాస్ రావు తో ప్రత్యేక ఇంటర్వ్యూ



**హైదరాబాద్, ఆగస్టు 26 (తెలంగాణ వాణి ప్రతినిధి)**

ప్రజా సమస్యలను శాసనమండలి వేదికగా బలంగా వినిపించడంతో పాటు నిరుద్యోగ యువతకు అండగా నిలిచి, విద్యా--ఉపాధి అవకాశాల కల్పనకు కృషి చేస్తానని జనసేన పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ గడల శ్రీనివాస్ రావు అన్నారు. పట్టభద్రుల సమస్యలు, నిరుద్యోగుల ఇబ్బందులు, విద్యా రంగంలోని లోపాలు, గ్రామీణ ప్రాంతాల మౌలిక వసతుల అభివృద్ధి వంటి అంశాలపై నిరంతరం పోరాడతానని స్పష్టం చేశారు.



**ప్రశ్న: ఎమ్మెల్సీగా పోటీ చేయడానికి ప్రధాన కారణం ఏమిటి?**

డాక్టర్ గడల శ్రీనివాస్ రావు : పట్టభద్రులు, నిరుద్యోగ యువత, విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను దగ్గరగా చూస్తున్నాను. ప్రజల సమస్యలు కేవలం వినిపించడం కాకుండా వాటికి పరిష్కారం లభించేలా చట్టసభలో ప్రశ్నించాల్సిన అవసరం ఉంది. అందుకే ప్రజల గొంతుకగా శాసనమండలిలో పనిచేయాలనే లక్ష్యంతో ఎమ్మెల్సీగా పోటీ చేస్తున్నాను.

**ప్రశ్న: నిరుద్యోగ యువత కోసం మీ ప్రాధాన్యతలు ఏమిటి?**

సమాధానం: నిరుద్యోగ యువతకు అండగా ఉండటం నా ప్రధాన లక్ష్యాల్లో ఒకటి. ఉద్యోగ నియామకాలు పారదర్శకంగా, సమయపాలనతో జరిగేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొస్తాను. ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న యువతకు నైపుణ్యాభివృద్ధి, ఉపాధి అవకాశాలు పెరిగేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతాను. యువత భవిష్యత్తుకు భరోసా కల్పించే విధానాల కోసం పోరాడతాను.

**ప్రశ్న: విద్యార్థుల సమస్యలపై మీ కార్యాచరణ ఎలా ఉంటుంది?**

సమాధానం: ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య అందడం హక్కు. ప్రభుత్వ విద్యాసంస్థల్లో మౌలిక వసతులు, అధ్యాపకుల కొరత, హాస్టళ్ల సమస్యలు, ఫీజులు, స్కాలర్‌షిప్‌లు వంటి అంశాలపై చట్టసభలో ప్రశ్నిస్తాను. విద్యార్థులకు చదువుతో పాటు ఉద్యోగానికి అవసరమైన నైపుణ్యాలు అందే విధంగా విద్యా వ్యవస్థలో మార్పులు రావాలని కృషి చేస్తాను.

**ప్రశ్న: ఉమ్మడి వరంగల్--ఖమ్మం--నల్గొండ ప్రాంత అభివృద్ధిపై మీ ప్రణాళిక ఏమిటి?**

సమాధానం: ఈ ప్రాంతంలోని పట్టణాలు, గ్రామాలు సమానంగా అభివృద్ధి చెందాలి. గ్రామీణ ప్రాంతాల్లో రహదారులు, తాగునీరు, డ్రైనేజీ, వైద్య సదుపాయాలు, విద్యా వసతులు మెరుగుపడాలి. ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కోసం ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావడంతో పాటు, వెనుకబడిన ప్రాంతాల సమస్యలను మండలిలో ప్రస్తావిస్తాను.

**ప్రశ్న: ప్రజా సమస్యల పరిష్కారానికి మీ విధానం ఎలా ఉంటుంది?**

సమాధానం: ప్రజలు తమ సమస్యల కోసం నాయకుల చుట్టూ తిరిగే పరిస్థితి ఉండకూడదు. ప్రజల వద్దకు వెళ్లి సమస్యలను తెలుసుకోవడం, సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లడం, పరిష్కారం అయ్యే వరకు పర్యవేక్షించడం నా విధానం. ప్రజల సమస్యలను రాజకీయ కోణంలో కాకుండా సామాజిక బాధ్యతగా చూస్తాను.

**ప్రశ్న: ప్రభుత్వ పథకాల అమలుపై మీ అభిప్రాయం?**

సమాధానం: ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరాలి. మధ్యలో ఎక్కడైనా అవకతవకలు, జాప్యం జరిగితే వాటిని ప్రశ్నించాలి. ప్రభుత్వ పథకాల అమలులో పారదర్శకత, జవాబుదారీతనం ఉండేలా చట్టసభ వేదికగా పోరాడుతాను.

**ప్రశ్న: పట్టభద్రులు మీకు ఎందుకు మద్దతు ఇవ్వాలి?**

డాక్టర్ గడల శ్రీనివాస్ రావు: ఈ ఎన్నికల్లో వ్యక్తిగత ప్రయోజనాల కంటే పట్టభద్రుల భవిష్యత్తు, యువత ఉపాధి, విద్యార్థుల భవిష్యత్తు, ప్రాంత అభివృద్ధి వంటి అంశాలకే ప్రాధాన్యత ఇవ్వాలి. నేను పదవి కోసం కాకుండా బాధ్యత కోసం ముందుకు వచ్చాను. పట్టభద్రుల సమస్యలను నిరంతరం వినిపించే ప్రతినిధిగా పనిచేస్తాను. "మీ ఓటు నాకు గెలుపు మాత్రమే కాదు.. మీ సమస్యల కోసం పోరాడే బాధ్యత" అని భావిస్తున్నాను.

**"ప్రజల కోసం ప్రశ్నిస్తా.. యువత కోసం పోరాడతా"**

ఉమ్మడి వరంగల్--ఖమ్మం--నల్గొండ పట్టభద్రుల నియోజకవర్గంలోని ప్రతి ప్రాంతానికి తన వంతు సేవ అందించడమే లక్ష్యమన్న డాక్టర్ గడల శ్రీనివాస్ రావు రాజకీయాల్లో గెలుపు సాధించేందుకు ఆర్థిక బలం కంటే ప్రజల్లో ఉన్న విశ్వసనీయతే ముఖ్యమన్నారు. ప్రజలకు, ముఖ్యంగా యువతకు అండగా నిలిచి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలనే తపనతోనే రాజకీయాల్లో ముందుకు సాగుతున్నానని తెలిపారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనతో పాటు ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ తీరుతో నిరుద్యోగ యువత తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని శ్రీనివాస్ రావు పేర్కొన్నారు. ఉద్యోగాల కోసం ఏళ్ల తరబడి ఎదురుచూస్తున్న యువతలో ప్రభుత్వాలపై అసంతృప్తి నెలకొందన్నారు. నిరుద్యోగుల సమస్యలను చట్టసభలో బలంగా వి నిపించి, వారికి న్యాయం జరిగేలా తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌పై రాష్ట్రవ్యాప్తంగా అశేషమైన అభిమానులు, యువతలో మంచి ఆదరణ ఉందని, జనసేన సిద్ధాంతాలు, పవన్ కళ్యాణ్ ఆశయాలకు ఆకర్షితులైన వారు తనకు అండగా నిలుస్తున్నారని తెలిపారు. అదేవిధంగా బీసీ నాయకులు, వివిధ వర్గాల ప్రజల అండదండలు తనకు ఉన్నాయని గడల శ్రీనివాస్ రావు పేర్కొన్నారు. పదవులు, రాజకీయ ప్రయోజనాల కోసం కాకుండా నలుగురికి మంచి చేయాలనే తాపత్రయమే తనను ముందుకు నడిపిస్తోందని, ప్రజల విశ్వాసాన్ని ఓట్ల రూపంలో ఆశీర్వాదంగా మార్చుకుని విజయం సాధిస్తాననే నమ్మకం ఉందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. "డబ్బుతో రాజకీయాల్లోకి రావచ్చు.. కానీ ప్రజల హృదయాల్లో స్థానం సంపాదించాలంటే విశ్వసనీయత, నిబద్ధత, ప్రజాసేవ అవసరం. ఆ బలంతోనే ఎన్నికల బరిలో ఉన్నాను" అని శ్రీనివాస్ రావు తెలిపారు.

---

## ""అలసిన అక్షరాలు""""



ఒక దేశంపై మరో దేశం విజయ కాంక్షతో పేల్చిన బాంబుల శబ్దాలను ఏ భాష అక్షర మాలగా కూర్చగలను?
మిత్ర దేశం శత్రు దేశమై సాగించే ఆక్రమణ యుద్ధాలను ఎన్ని భాషల అక్షరాల్లో లెక్కించను?
మనిషి నేర్చుకున్న
అమానవీయపు
అధునాతన ఆయుధ హింస భాషను ఏ కొత్త లిపిలో రాయగలను?
అహంకార పరిపాలకుల పాదాల క్రింద నలిగిన కపాలాలకు
ఎన్ని పదాలతో
తెల్ల కాగితపు స్మశానంలో శవ పేటికలను సిద్ధం చేయను?
ఎన్నో బ్రతుకులు యుద్ధ కాలానికి బంధీలైతే విడిపోయిన ప్రేమలను
ఎన్ని పద బంధాలతో ఒక చోట కలపగలను?
ఎందరో కన్నతల్లుల కడుపు కోతను ఎన్ని వాక్యాలతో
ఓ యుగపు కన్నీటి కావ్యాన్ని కనగలను?
గుట్టలుగా పడిన శవాల సామూహిక ఖననాలను ఏ గొప్ప కవి గర్వపడే కవితల పుస్తకంగా కొనియాడగలను?
బహుసా మూడో ప్రపంచ యుద్ధపు చివరి మానవుని చావు ఆక్రందనలతో శూన్యంలో చేరిపోయి
నా అలసట నుంచి సేద తీరగలనేమో.

**నేపా సంతోష్ అచ్యుత్ కుమార్,**
**అసిస్టెంట్ ప్రొఫెసర్, కాళోజీ ప్రతిభా పురస్కార గ్రహీత**
**.8639442397**

## తాగునీటి సమస్య పరిష్కారానికి ముమ్మర పనులు



**తల్లాడ, ఆగస్టు 26 (తెలంగాణ వాణి):**

ప్రజలు తాగునీటి కోసం ఇబ్బందులు పడకుండా తాగునీటి పైప్‌లైన్ మరమ్మతు పనులను వేగవంతం చేసినట్లు తల్లాడ సర్పంచ్ పెరిక నాగేశ్వరరావు తెలిపారు. బుధవారం రింగ్ రోడ్డు సెంటర్‌లో పైప్‌లైన్ మరమ్మతు పనులను ఆయన దగ్గరుండి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ పంచాయతీలో పారిశుధ్య చర్యలను కూడా మెరుగుపరుస్తున్నామని, బ్లీచింగ్ పౌడర్ చల్లడంతో పాటు మురుగునీరు నిల్వ ఉండకుండా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ కర్నాటి లక్ష్మారెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు. కార్యక్రమంలో షేక్ చాంద్, కంతి వెంకటేశ్వర్లు, గుండ్ల రామకృష్ణ, కృష్ణ, పాల్గొన్నారు.

---

## "వీర బైరాన్‌పల్లి -- రక్తాక్ష రాల్లో రాసిన తెలంగాణ గాథ"

తెలంగాణ రైతాంగ పోరాట చరిత్రలో కొన్ని గ్రామాల పేర్లు కేవలం భౌగోళిక గుర్తులుగా మిగిలిపోలేదు. అవి ప్రజా ప్రతిఘటనకు సజీవ ప్రతీకలయ్యాయి. అటువంటిదే బైరాన్‌పల్లి. ఈ గ్రామం ఆనాడు జనగాం తాలుకా పరిధిలోనిది. దొరల పెత్తనం,వెట్టిచాకిరీ, భూస్వామ్య దోపిడీ, రజాకార్ల మృగచిత్తులకు వ్యతిరేకంగా గ్రామ ప్రజలు సంఘటితమై తమ ఊరిని తామే రక్షించుకున్న వీరభూమి అది.సరిగ్గా 1948 ఆగస్టు 27న అదే బైరాన్‌పల్లిపై పడ్డ భారీ సాయుధ దాడి,తెలంగాణ చరిత్రలో అత్యంత క్రూరమై న సామూహిక హత్యాకాం డగా మిగిలిపోయింది. 1947 ఆగస్టు 15న దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించినప్ప టికీ,హైదరాబాద్ సంస్థా నంలో మాత్రం నిజాం నవాబు నిరంకుశ పాలన కొనసాగింది.భారత యూనియన్‌లో విలీనం కావడానికి నిజాం నిరాకరిం చడంతో,గ్రామీణ తెలంగాణ లో భూస్వామ్య దోపిడీ మరింత ఉధృతమైంది. రజాకార్ల రాక్షసకాండ దానికి తోడైంది.దేశానికి స్వాతం త్ర్యం వచ్చిందన్న వార్త పల్లెలకు చేరినా,పేద రైతు జీవితంలో ఏమాత్రం స్వేచ్ఛ రాలేదు. "భూమిని దున్నే వాడికి హక్కు లేదు,కష్టపడే వాడికి పంటపై భద్రత లేదు" అనే స్థితిలో... దొర మాటే చట్టమైంది. రజాకారు తుపాకీతో ఇంట్లోకి వస్తే ఎదురించే దిక్కులేకుండా పోయింది.ఈ చీకటి పరిస్థి తుల్లో ఆంధ్ర మహాసభ, రైతాంగ సంఘాలు,కమ్యూ నిస్టు ఉద్యమ చైతన్యం ప్రజల్లో కొత్త రాజకీయ స్పృహను నింపింది. తమ బాధ కేవలం వ్యక్తిగతం కాదని,దోపిడీ అనేది ఒక వ్యవస్థీకృత రూపమని ప్రజలు గ్రహించారు.గ్రామ రక్షణ కూడా ఒక సామూహి క ప్రజా బాధ్యతగా రూపాం తరం చెందింది.బైరాన్‌పల్లి చుట్టూ రజాకార్ల దాడులు ముప్పేటలా ముంచుకొ స్తున్న తరుణంలో గ్రామస్థులు ఒక పటిష్టమైన రక్షక దళాన్ని ఏర్పాటు చేసుకున్నారు.ఊరి చుట్టూ రక్షణ గోడను నిర్మించుకు న్నారు.గ్రామంలోని ఎత్తయి న బురుజును రక్షణ కేంద్రం గా మార్చి నిరంతరం కాపలా కాచారు.ఎక్కడైనా ప్రమాదం పొంచివుంటే నగారా మోగేది. ఆ నగారా శబ్దం బైరాన్‌పల్లి ప్రజలకు మాత్రమే కాదు. చుట్టుపక్కల గ్రామాలకూ ఒక హెచ్చరిక .వల్లంపట్ల, కూటిగల్,బెక్కల్,కొండాపూ ర్,లింగాపూర్, దూళ్మిట్ట తదితర గ్రామాల నుంచి ప్రజలు సహాయానికి తండోపతండాలుగా కదిలేవారు. ఒక గ్రామంపై దాడిని మరో గ్రామం తన సొంత సమస్యగా భావించ డం ఆ ప్రాంత ప్రజా ప్రతిఘటన యొక్క విశిష్టత. దీనికి లింగాపూర్‌పై జరిగిన రజాకార్ల దాడే ప్రత్యక్ష ఉదాహరణ.ఇళ్లను తగులబెట్టి,ఆస్తులను దోచుకుంటున్న రజాకార్లపై బైరాన్‌పల్లి,దూళ్మిట్ట గ్రామాల ప్రజలు ఉమ్మడిగా ప్రతిదాడి చేశారు.కర్రలు, గొడ్డళ్లు,కొడవళ్లతో నిరాయుధుల వలె కదిలిన వారు,దోచుకున్న సామాగ్రిని రజాకార్ల చెర నుండి విడిపించారు.ఈ సంఘటనే బైరాన్‌పల్లి రక్షక దళంపై రజాకార్లలో ప్రతీకార కక్షను మరింత రగిలించింది. బైరాన్‌పల్లిపై రజాకార్లు పలుమార్లు దాడులు చేసినా,గ్రామ రక్షక దళం ప్రతిసారీ వారిని తరిమి కొట్టింది.స్థానిక వృత్తాంతాల ప్రకారం మూడు, నాలుగు సార్లు వారు చేసిన ప్రయ త్నాలు విఫలమయ్యాయి. గ్రామస్థులు తరిమికొట్టడం తో,చివరకు నిజాం సైన్యం మరియు రజాకార్లు సంయుక్తంగా భారీ ఆయుధాలతో సర్వశక్తులూ ఒడ్డి దాడికి దిగాయి.



ఈ సంక్షోభంలో ఖాసిం రజ్వీ పాత్రను ప్రత్యేకంగా విశ్లేషించాలి.మజ్లిస్-ఎ-ఇత్తెహాదుల్ ముస్లిమీన్ (వీ×వీ) అధినేతగా రజాకార్లను నడిపించిన రజ్వీ, నిజాం నిరంకుశ పాలనకు ప్రధాన మద్దతుదారుడు.హైదరా బాద్ సంస్థానం భారత యూనియన్‌లో విలీనం కాకూడదన్న మొండివైఖరికి అతడు ప్రతీకగా నిలిచాడు. ప్రజల విలీనాకాంక్షను అణచివేయడం,తిరుగు బాటు గ్రామాలను నెత్తురు టేర్లలో ముంచడం రజాకార్ల రాజకీయ లక్ష్యంగా మారిం ది.అందుకే బైరాన్‌పల్లి వారి రాజకీయానికి తీవ్ర సవాలు గా నిలిచింది.స్థానిక దాడు లు విఫలమవడంతో,ఆ ఊరిని శిక్షించాలనే కక్షసా ధింపు దాడి రూపుదిద్దు కుంది.1948 ఆగస్టు 27 నాటి ఈ దాడికి రజ్వీ నాయకత్వంలోని రజాకార్ల - సైనిక వ్యవస్థే ప్రధాన కారణం. ఈ నరమేధానికి సంబంధించి కొన్ని వృత్తాం తాలు డిప్యూటీ కలెక్టర్ ఇక్బాల్ హుస్సేన్ వ్యూహా త్మక పాత్రను కూడా పేర్కొం టున్నాయి.కాబట్టి నిర్దిష్ట సైనిక ఆదేశాలకంటేనూ,ఆ హింసాత్మక వాతావరణాన్ని సృష్టించి నడిపించిన ప్రధాన రాజకీయ నాయకత్వ బాధ్యత ఖాసిం రజ్వీదేనని చరిత్ర స్పష్టం చేస్తోంది.

ఆగస్టు 26 అర్ధరాత్రి దాటిన తర్వాత సైనిక కదలికలు ఊపందుకున్నాయి. జనగామ వైపు నుంచి వచ్చిన బలగాలు ముత్యాల మీదుగా బైరాన్‌పల్లిని చుట్టుముట్టా యి.ప్రభుత్వ డిజిటల్ జిల్లా రిపాజిటరీ ప్రకారం సుమారు 500 మంది రజాకార్లు స్టెన్‌గన్లు, మెషిన్‌గన్లు,రైఫిళ్ల వంటి ఆధునిక ఆయుధాలతో తెల్లవారుజామున నాలుగు గంటలకు విరుచుకుపడ్డా రు.కొన్ని స్థానిక కథనాలు ఈ సంఖ్య 1200 వరకు ఉన్నట్లు చెబుతున్నాయి. సంఖ్య ఏదైనా,అది ఒక ఊరిపై జరిగిన అక్రమ అసమాన యుద్ధం.వేకువ పొడకట్టకముందే బురుజుపై నుంచి ప్రతిఘటన మొదలైంది.గ్రామ రక్షక దళం వద్ద ఉన్నవి నాసిరకం దేశీయ తుపాకులు, పరిమిత మందుగుండు మాత్రమే.ఎదుట ఉన్నవో పిరంగులు,మెషిన్‌గన్లు. కొన్ని గంటల పాటు సాగిన అసమాన పోరాటం తర్వాత భారీ ఆయుధాల ధాటికి బురుజు నేలకూ లింది.రజాకార్లు గ్రామంలోకి ప్రవేశించారు.ఆ తర్వాత జరిగింది యుద్ధం కాదు; నిరాయుధులైన అమాయక ప్రజలపై సాగిన పాశవిక నరమేధం.ఇంటింటి సోదాలు,పురుషుల అణచివేత, ఇళ్ల దోపిడీలు, గడ్డివాముల దహనాలు జరిగాయి.పట్టుబడిన గ్రామస్థులను వరుసల్లో నిలబెట్టి కాల్చిచంపారు. తూటాలను ఆదా చేయడా నికి ఒకే తూటాతో వరుస లోని పలువురిని హతమార్చినట్లు భయానక సాక్ష్యా లున్నాయి.మరణాల సంఖ్యపై భేదాభిప్రాయా లున్నాయి; ప్రభుత్వ డిజిటల్ రిపాజిటరీ 99 మందిని పేర్కొనగా,పత్రికా వృత్తాంతాలు 96 నుండి 200 మంది వరకు మరణించినట్లు చెబుతున్నాయి. సంఖ్య ఏదైనా,ప్రతి అంకె వెనుక ఒక నిండు ప్రాణం,ఒక విలపిస్తున్న కుటుంబం ఉన్నాయి.సమీపంలోని కూటిగల్ గ్రామంపై కూడా ఇదే తరహా దాడి జరిగి ప్రజలు హతమయ్యారు. ప్రతిఘటించే ఏ పల్లెకైనా ఇదే గతి పడుతుందనే భయానక హెచ్చరిక ఆ హింస అంతర్లీన ఉద్దేశం. ఈ దారుణంపై నెహ్రూ ఆర్కైవ్‌లోని 1948 ఆగస్టు 27 నాటి అధికారిక కేబుల్ కూడా రజాకార్ల సామూహిక హత్యల తీవ్రతను స్పష్టంగా నమోదు చేసింది.

నేడు బైరాన్‌పల్లి బురుజు కేవలం ఒక రాతి కట్టడం కాదు; అది ఒక జాతి ఆత్మగౌరవానికి చిహ్నం. అమరవీరుల స్మారక శిలల ముందు నిలబడితే చరిత్ర సంఖ్యల నుండి సజీవ మనుషులుగా మారుతుంది. బైరాన్‌పల్లి మనల్ని నేటికీ ఒకటే ప్రశ్న అడుగుతోంది. మనిషి తన నేలపై గౌరవంగా బతికే హక్కు లేదా? కష్టపడేవాడికి తన శ్రమపై హక్కు లేదా? అన్యాయాన్ని ప్రశ్నించే స్వేచ్ఛ ప్రజలకు లేదా? ఈ ప్రశ్నలకు బైరాన్‌పల్లి ఇచ్చిన సమాధానం ప్రతిఘటన! లింగాపూర్ కోసం బైరాన్‌పల్లి కదిలింది. బైరాన్‌పల్లి కోసం చుట్టుపక్కల గ్రామాలు నిలబడ్డాయి.దోపిడీదారుల బలం ప్రజల విభజనలోనే ఉంటుంది,కానీ ప్రజల అసలు బలం వారి ఐక్యతలోనే ఉంటుందని బైరాన్‌పల్లి నిరూపించింది. జలియన్‌వాలాబాగ్ బ్రిటిష్ వలస పాలనకు వ్యతిరేకంగా జరిగితే, బైరాన్‌పల్లి నిజాం నిరంకుశత్వానికి,రజాకార్ల హింసకు వ్యతిరేకంగా జరిగిన సామూహిక రక్తసాక్ష్యం.

1948 సెప్టెంబర్ 17తో నిజాం పాలన అంతమైంది, రజాకార్ల అహంకారం కూలిపోయింది.కాలం మారింది,బైరాన్‌పల్లి మారింది.కానీ ఆ గ్రామం లేవనెత్తిన చారిత్రక ప్రశ్నలు నేటికీ వర్తమానాన్ని నిలదీస్తూనే ఉన్నాయి.రక్తం నేలలో కలిసింది.జ్ఞాపకం చైతన్యమై తరాలు దాటి ప్రయాణించింది.నేడు బైరాన్‌పల్లి బురుజుపై నగారా మోగకపోవచ్చు. కానీ అన్యాయాన్ని ఎదిరించమని, దోపిడీని తరిమికొట్టమని,ప్రజల ఐక్యతను కాపాడుకోమని ఆ నేల ప్రతి గడపా నిత్యం హెచ్చరిస్తూనే ఉంది. అమరవీరుల త్యాగాన్ని కేవలం పూలమాలలతో సరిపెట్టకుండా, బాధ్యతగా స్వీకరించమనే సందేశాన్ని ఇస్తోంది.వీర బైరాన్‌పల్లి కేవలం ఒక పల్లె కాదు... తెలంగాణ ప్రజా పోరాట చరిత్రలో చెరిగిపోని అక్షర రూపం!

**మామిండ్ల రమేష్ రాజా**
**రాష్ట్ర కార్యదర్శి**
**సీపీఐ (ఎంఎల్)**
**లిబరేషన్ తెలంగాణ**
**7893230218**



## మదర్ తెరిసా జయంతి సందర్భంగా పండ్లు, బ్రెడ్ల పంపిణీ



**వనపర్తి, ఆగస్టు 26 (తెలంగాణ వాణి ప్రతినిధి):**
మదర్ తెరిసా 116వ జయంతి సందర్భంగా జె.ఎస్. రాములు ఫౌండేషన్ ఆధ్వర్యంలో కొత్తకోట బైపాస్ రోడ్డులోని మదర్ తెరిసా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. పేదలు, అనాథలు, అనారోగ్యంతో బాధపడుతున్న వారికి మదర్ తెరిసా చేసిన సేవలను స్ఫూర్తిగా తీసుకుని ఈ కార్యక్రమం నిర్వహించినట్లు ఫౌండేషన్ ప్రతినిధులు తెలిపారు. కార్యక్రమంలో కౌన్సిలర్ ఎన్.జె. బోయేజ్, మాజీ వార్డు సభ్యుడు సుభాష్, సీపీఎం మండల కార్యదర్శి బి. నిక్సన్, ఫౌండేషన్ ప్రతినిధులు, ఉపాధ్యాయులు, పాస్టర్లు, ఆసుపత్రి సిబ్బంది, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ చల్మారెడ్డిని పరామర్శించిన జిల్లెల చిన్నారెడ్డి



**వనపర్తి : ఆగస్టు 26, (తెలంగాణ వాణి ప్రతినిధి)**
వనపర్తి పట్టణ ప్రముఖ డాక్టర్‌చల్మారెడ్డి అనారోగ్యంతో సిమ్స్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి హాస్పిటల్ కు వెళ్లి చల్మా రెడ్డిని పరామర్శించారు. చల్మా రెడ్డి ఆరోగ్య వివరాలను డాక్టర్లను అడిగి తెలుసుకొని మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లకు సూచించారు.
గోవర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు .

## ప్రశాంతంగా ముగిసిన మిలాద్ ఉన్ నబీ వేడుకలు

### ఎస్పీ డా. జి. జానకి షర్మిల



**నిర్మల్, ఆగస్టు 26 (తెలంగాణ వాణి ప్రతినిధి):**
నిర్మల్ జిల్లాలోని భైంసా, నిర్మల్, ముధోల్, ఖానాపూర్, తానూర్ పట్టణాలతో పాటు వివిధ ప్రాంతాల్లో మిలాద్ ఉన్ నబీ వేడుకలు ప్రశాంతంగా ముగిశాయని ఎస్పీ డా. జి. జానకి షర్మిల తెలిపారు.వేడుకల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. ప్రధాన కూడళ్లు, ప్రార్థనా మందిరాలు, సున్నిత ప్రాంతాలు, ఊరేగింపు మార్గాల్లో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి, సీసీ కెమెరాలు, మొబైల్ పెట్రోలింగ్ ద్వారా పరిస్థితిని పర్యవేక్షించారు. ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా చర్యలు చేపట్టారు. వేడుకలను ప్రశాంతంగా నిర్వహించేందుకు సహకరించిన మతపెద్దలు, ప్రజాప్రతినిధులు, నిర్వాహకులు, యువజన సంఘాలు, ప్రజలకు ఎస్పీ కృతజ్ఞతలు తెలిపారు. అన్ని పండుగలను సోదరభావంతో శాంతియుతంగా నిర్వహించేందుకు ప్రజలు సహకరించాలని కోరారు.

## వీహెచ్‌పీ భజరంగ్‌దళ్ నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక



**ఎల్లారెడ్డి, ఆగస్టు 26 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
విశ్వహిందూ పరిషత్ (వీహెచ్‌పీ), భజరంగ్‌దళ్ ఎల్లారెడ్డి ప్రఖండ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఇందూర్ విభాగ్ కార్యదర్శి తమ్మల కృష్ణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో నూతన కమిటీని ప్రకటించారు. కార్యదర్శిగా అవిటి బాలరాజ్, సహకార్యదర్శిగా భువనేశ్వర్, సత్సంగ్ ప్రముఖ్‌గా పంతంగి కిరణ్, సహ ప్రముఖ్‌గా జగదీష్, సామాజిక సమరసత ప్రముఖ్‌గా పట్టెం కిషన్, భజరంగ్‌దళ్ సంయోజక్‌గా సందీప్, సహ సంయోజకులుగా అరుణ్, హర్షవర్ధన్ ఎన్నికయ్యారు. సేవా ప్రముఖ్‌గా గోపి నాయక్, సహ గోరక్షక్‌గా ప్రకాష్, దుర్గావాహిని సహ సంయోజికగా శ్రీలక్ష్మి, బాల సంస్కార కేంద్ర ప్రముఖ్‌గా మహాలక్ష్మిని నియమించారు.

## యోగాతో ఆరోగ్యం.. మానసిక ప్రశాంతత

**భైంసా, ఆగస్టు 26 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
: విద్యార్థుల శారీరక, మానసిక వికాసానికి యోగా ఎంతో దోహదపడుతుందని భైంసా మున్సిపల్ చైర్మన్ తుమ్మొల్ల దత్తాత్రి అన్నారు. భైంసాలోని సంస్కార్ స్కూల్‌లో జిల్లా యోగా అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన నిర్మల్ జిల్లా 5వ యోగా పోటీలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. వివిధ విభాగాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మెడల్స్, సర్టిఫికెట్లు అందజేసి అభినందించారు. విద్యార్థులు మొబైల్ ఫోన్లు, టీవీలకు పరిమితం కాకుండా ప్రతిరోజూ యోగా, క్రీడలు, కరాటే వంటి శారీరక కార్యకలాపాలకు సమయం కేటాయించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా యోగా అసోసియేషన్ ప్రతినిధులు,వివిధ పాఠశాలల విద్యార్థులు ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.



# కులమతాలకు అతీతంగా ఐక్యంగా ముందుకు సాగాలి

**గంగా జమునా తహజీబ్‌ను కాపాడాలి: షబ్బీర్ అలీ**

**నిజామాబాద్, ఆగస్టు 26 (తెలంగాణ వాణి ప్రతినిధి):**
నిజామాబాద్‌లో మిలాద్ ఉన్ నబీ ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఖిలా రోడ్డు నుంచి ప్రారంభమైన మిలాద్ ఉన్ నబీ ర్యాలీ ఉత్సాహంగా సాగింది. అనంతరం నెహ్రూ పార్క్‌లో నిర్వహించిన సభలో ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులకు మిలాద్ ఉన్ నబీ శుభాకాంక్షలు తెలిపారు. ప్రవక్త మహమ్మద్ బోధించిన ప్రేమ, శాంతి, సోదరభావం, మానవత్వం, సహనం వంటి విలువలను ప్రతి ఒక్కరూ ఆచరించాలని షబ్బీర్ అలీ పిలుపునిచ్చారు. కులం, మతం, ప్రాంతం పేరుతో విభేదాలు సృష్టించుకోకుండా ఐక్యంగా ముందుకు సాగాలని, తెలంగాణలోని గంగా జమునా తహజీబ్‌ను



కాపాడి భవిష్యత్ తరాలకు అందించాలని కోరారు. తెలంగాణలో అన్ని వర్గాల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని ఆయన అన్నారు. కార్యక్రమంలో వేలాది మంది ముస్లిం సోదరులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, యువత పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, రైతు కమిషన్ సభ్యులు గడుగు గంగాధర్. నుడచైర్మన్ కేశ వేను, శేఖర్ గౌడ్, నరాల రత్నాకర్ , జావిద్ అక్రమ్, కూద్దూస్, హారున్, కార్పొరేటర్లు సజ్జాద్ రహీల్, నయీమ్ షారాన్, అబ్దుల్ కరీం, అబుద్ బిన్ హందన్, అన్వార్, మొహమ్మద్ అహ్మద్, కో ఆప్షన్ మెంబెర్ మహేందర్ సింగ్, ఆసిఫ్, వహీద్, మరియు మీలాద్ కమిటీ అధ్యక్షులు ష?యెబ్ రజా, మహమ్మద్ అబ్బు రజా, రషీద్ రాజా, ముజహిద్ ఖాన్, పాప ఖాన్, జావీద్ ఖాన్, కయ్యుమ్, షబ్బీర్ రాజ్జాక్, జఫర్, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మొయిన్, సమీ, రియాజుదిన్, సఫ్దర్, అఫ్రోజ్ ఖాన్, సాదిక్ సోహైల్, షైక్ మహబూబ్, పర్వేజ్, ఈసా,మత పెద్దలు, కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, యువజన నాయకులు, కార్యకర్తలు, వివిధ వర్గాల ప్రజలు పాల్గొన్నారు.

## గేర్జంలో తెలంగాణ రక్షణ సేనలోకి భారీ చేరికలు

- **మాజీ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావుకు ఘన స్వాగతం**
- **పార్టీలో చేరిన 300 మంది**

**ఇచ్చోడ, ఆగస్టు 26: ( తెలంగాణ వాణి ప్రతినిధి )**
ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండలంలోని గేర్జం గ్రామంలో తెలంగాణ రక్షణ సేన పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమం ఉత్సాహంగా సాగింది. కార్యక్రమానికి హాజరైన బోథ్ మాజీ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావుకు పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు.గ్రామానికి చేరుకున్న రాథోడ్ బాపురావు ముందుగా ఆదివాసీ పోరాట యోధుడు కొమరం భీం విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం నిర్వహించిన పార్టీ జాయినింగ్ కార్యక్రమంలో గ్రామానికి చెందిన సుమారు 300 మంది తెలంగాణ రక్షణ సేన పార్టీలో చేరారు. వారికి రాథోడ్ బాపురావు, పార్టీ నాయకులు పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం, గిరిజనులు మరియు బడుగు బలహీన వర్గాల హక్కుల పరిరక్షణ కోసం కృషి చేస్తామని పేర్కొన్నారు. గెర్జామ్ గ్రామంలో జరిగిన భారీ చేరికలతో తెలంగాణ రక్షణ సేన పార్టీకి నియోజకవర్గంలో మరింత బలం చేకూరిందని మాజీ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు అన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, మండల కన్వీనర్ షేక్ బిలాల్



.ఆశావాహ జడ్పీటీసీ హరన్ మారుతీ పటేల్ , ముఖ్య కార్యకర్త ఖలీమ్ , మైనారిటీ చైర్మన్ ఫరిద్, ఎండీ.ఆషిప్. షేక్ మహమ్మద్. షేక్ ముస్తఫా. మరియు ఇచ్చోడ ,నేరడి గోండ మండల కన్వీనర్ వసంత్ రావ్ ,నాయకులు మరియు గేర్జామ్ గ్రామ పటేల్ కనక లచుపటేల్. కొట్నాక్ మహదు. కొట్నాక్ లచ్చు. పెద్ది రవి. పెందుర్ ప్రభాకర్.కనక మానుకు. కనక సుంగు. మాజీ సర్పంచ్ సిదమ్ తులసిరా. కొట్నాక్ శంకర్. కనక శ్రీనివాస్. కొట్నాక్ విశ్వనాథ్. కొట్నాక్ రమేష్. విజయ్. వసంత్. ఇసత్రు. గంగారాం. హనుమంతు. పెద్ది శేఖర్. పడేగాలా రమేష్. పడిగేలా అనిల్. కత్తూరి ధర్మాన. నాగోరావ్. కనక రాందాష్. ధరంపూరి కొమరం జంగుపటేల్ తెలంగాణ రక్షణ సేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, యువకులు, స్థానికులు పాల్గొన్నారు.

## శ్రీశ్రీశ్రీ మద్దెలమ్మ అమ్మవారి ఆలయంలో పదో వార్షిక బోనాల మహోత్సవం

**చౌటుప్పల్, ఆగస్టు 26 (తెలంగాణ వాణి డివిజన్ ప్రతినిధి):**
చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని మణికంఠ నగర్‌లో శ్రీశ్రీశ్రీ మద్దెలమ్మ అమ్మవారి దేవాలయంలో పదో వార్షిక బోనాల మహోత్సవాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా గణపతి పూజ, అఖండ దీపారాధన, ధ్వజారోహణం తదితర కార్యక్రమాలు నిర్వహించారు. అలాగే వరసిద్ధి వినాయక, నందీశ్వర సహిత శివలింగం, శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవాలను వైభవంగా నిర్వహించారు. శివ నక్షత్ర యుక్త తులా లగ్నంలో యంత్ర ప్రతిష్ఠ, విగ్రహ ప్రతిష్ఠ, పూర్ణాహుతి, ఆశీర్వచన కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.

**27న బోనాల సమర్పణ**
ఈ నెల 27న శ్రీ శివభక్త మార్కండేయ స్వామి దేవస్థానం నుంచి మహిళా భక్తులు బోనాలతో ఊరేగింపుగా తరలివచ్చి మద్దెలమ్మ అమ్మవారికి బోనాలు సమర్పించనున్నారు. అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు



తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాలయ శాశ్వత వ్యవస్థాపక అధ్యక్షులు గోశిక స్వామి, దేవస్థాన అధ్యక్షులు గుర్రం నరసింహ, కార్యదర్శి గోశిక అంజయ్య, చేనేత సహకార సంఘం అధ్యక్షులు బడుగు మోహన్ బాబు, మార్కండేయ స్వామి దేవాలయ అధ్యక్షులు బడుగు ప్రకాష్, ఉపాధ్యక్షులు వనం రాజు, చిక్క నరహరి, సహాయ కార్యదర్శి కందగట్ల ఆనంద్, సుంకి రవికుమార్, గోశిక కరుణాకర్, పిల్లలమర్రి యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# ఆదిలాబాద్‌లో వైభవంగా ఓనం వేడుకలు

**ఆదిలాబాద్, ఆగస్టు 26 (తెలంగాణ వాణి ప్రతినిధి):**
బెల్లూరి అయ్యప్ప ఆలయంలో ఓనం మహోత్సవాలు వైభవంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ రాజర్షిషా ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. కేరళ తరహాలో హోమం, అభిషేకం, దీక్షా కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారని కలెక్టర్ తెలిపారు. 25 ఏళ్లుగా ఆలయంలో ఓనం వేడుకలు కొనసాగుతున్నాయని, జిల్లాలో ఈ పండుగను ఘనంగా నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని భగవంతుడిని ప్రార్థించినట్లు తెలిపారు. ఆలయానికి సంబంధించిన పెండింగ్ బిల్లులు క్లియర్ చేసి, వసతులు మెరుగుపరుస్తూ వేడుకలను ఘనంగా నిర్వహించిన ఆలయ కమిటీని అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయితీ అధికారి రమేష్, గురుస్వాములు గొర్ల కృష్ణ, చంద్ర




గణేష్, తిప్పరి సత్యం, గాలి లక్ష్మి, భక్తులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.



## ఎస్ఎస్ ఈవెంట్స్ షాప్ ప్రారంభం

**జమ్మికుంట, ఆగస్టు 26 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
: జమ్మికుంట మండలం మడిపల్లి గ్రామ పంచాయతీ కాంప్లెక్స్ ఆవరణంలో అంబాల వంశీ, గంగారపు వేణు సారథ్యంలో ఏర్పాటు చేసిన ఎస్ఎస్ ఈవెంట్స్ డీజే సౌండ్స్, డెకరేషన్, టెంట్‌హౌస్‌ను గ్రామ సర్పంచ్ మ్యాకమల్ల తిరుమల బుధవారం రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. నిర్వాహకులకు, వారి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ హుజూరాబాద్ అసెంబ్లీ ఇంచార్జ్ డాక్టర్ అంబాల ప్రభాకర్ (ప్రభు) హాజరయ్యారు. బీఎస్పీ సీనియర్ నాయకులు మారపల్లి మోగిలయ్య, జర్నలిస్ట్ అంబాల శ్రీరామ్, వార్డు సభ్యులు గంగారపు సాయిరామ్, బోనగాని సురేష్, మాజీ ఉపసర్పంచ్ పోషిణి సత్యం, పోషాలు, గంగారపు ఐలయ్య, అప్పాలు శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పోలీస్ అసోసియేషన్‌కు నూతన కార్యవర్గం



**నారాయణఖేడ్, ఆగస్టు 26 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
: సంగారెడ్డి జిల్లా పోలీస్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని 13 మందితో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఎ. జనార్ధన్, ఉపాధ్యక్షులుగా బి. రమేష్, బి. నాగలక్ష్మి, ప్రధాన కార్యదర్శిగా రాజశేఖర్ రెడ్డి, సంయుక్త కార్యదర్శిగా ఎం. రాజారామ్, సహాయ కార్యదర్శిగా జి. సంతోష్ కుమార్, కోశాధికారిగా కూన రమేష్ ఎన్నికయ్యారు. కార్యవర్గ సభ్యులుగా అబ్దుల్ కరీమ్, టి. వెంకటేశం, పి. అరుణకుమారి, అంగోథ్ రమేష్, మహమ్మద్ ముజామిల్, జి. శ్రీనివాస్ ఎంపికయ్యారు. పోలీసు సిబ్బంది సంక్షేమం, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని నూతన కార్యవర్గ సభ్యులు తెలిపారు. జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు.

## పలు కార్యక్రమాల్లో మోహన్‌రావు పాటిల్



**నిర్మల్--భైంసా, ఆగస్టు 26 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
పట్టణంలో నిర్వహించిన పలు కార్యక్రమాల్లో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, ప్రజా ట్రస్ట్ చైర్మన్ భోస్లే మోహన్‌రావు పాటిల్ పాల్గొన్నారు. హరియాలి ఫంక్షన్ హాల్‌లో బొంద్రట్ గ్రామానికి చెందిన మోహన్‌రావు కుమార్తె నిశ్చితార్థ వేడుకకు హాజరై వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం శ్రీకృష్ణ జ్యువెలరీ నూతన షాప్‌ను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించి, నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమాల్లో మాజీ ఎంపీపీ సుభాష్ జాదవ్, స్థానికులు, షాప్ యాజమాన్యం పాల్గొన్నారు.

## ఎస్సీ, ఎస్టీ కమ్యూనిటీ హాళ్ల ఏర్పాటుకు చొరవ



**ఎల్లారెడ్డి, ఆగస్టు 26 (తెలంగాణ వాణి ప్రతినిధి):**
ఎల్లారెడ్డి నియోజకవర్గంలోని ఎస్సీ, ఎస్టీ వర్గాల కోసం గ్రామస్థాయిలో కమ్యూనిటీ హాళ్లు ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే మదన్ మోహన్ కోరారు. ఈ మేరకు మంత్రి అడ్లూర్ లక్ష్మణ్‌ను కలిసి నియోజకవర్గంలోని 8 మండలాల్లో అవసరమైన గ్రామాలను గుర్తించి కమ్యూనిటీ హాళ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. సామాజిక, సాంస్కృతిక కార్యక్రమాలు, సమావేశాలకు ఇవి ఉపయోగపడతాయని వివరించారు. ఎమ్మెల్యే వినతిపై మంత్రి సానుకూలంగా స్పందించి, అవసరాలను పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

## భక్తిశ్రద్ధలతో మిలాద్ ఉన్ నబీ ర్యాలీ



**ఎల్లారెడ్డి, ఆగస్టు 26 (తెలంగాణ వాణి ప్రతినిధి):**
మిలాద్ ఉన్ నబీ సందర్భంగా ఎల్లారెడ్డి పట్టణంలో బుధవారం ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో ర్యాలీ నిర్వహించారు. మత పెద్దల ఆధ్వర్యంలో ఉస్మానియా మజీద్ నుంచి సయ్యద్ షావలి దర్గా వరకు ర్యాలీ కొనసాగింది. అనంతరం దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి ప్రజల సుఖశాంతులు, సౌభ్రాతృత్వం కోసం ప్రార్థించారు. కార్యక్రమంలో ముస్లిం సోదరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రఘునాథపురంలో ఘనంగా శ్రీ వెంకటేశ్వరస్వామి తిరుకల్యాణం



**రాజాపేట, ఆగస్టు 26 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
: యాదాద్రి భువనగిరి జిల్లా రాజాపేట మండలం రఘునాథపురంలోని శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయంలో శ్రావణమాసం త్రయోదశి, శ్రవణ నక్షత్రాన్ని పురస్కరించుకుని స్వామివారి తిరుకల్యాణ మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు చక్రవర్తుల శ్రీనివాసచార్యుల ఆధ్వర్యంలో స్వామివారికి పంచామృత అభిషేకం, ప్రత్యేక పూజలు, సహస్రనామార్చనలు నిర్వహించారు. అనంతరం తిరుకల్యాణ వేడుకలు ఘనంగా జరగగా, కళ్యాణకర్తగా హైదరాబాద్‌కు చెందిన బొమ్మ గణేష్ దంపతులు కుటుంబ సభ్యులతో పాల్గొని స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# స్మార్ట్ ఫోన్ సైబర్ సెక్యూరిటీపై పరిశోధనకు పీహెచ్.డీ.



**పటాన్ చెరు, ఆగస్టు 26, (తెలంగాణ వాణి):**
హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ కంప్యూటర్ సైన్స్ లోని, కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగం పరిశోధక విద్యార్థి కోక విజయ్ డాక్టరేట్ కు అర్హత సాధించారు. 'స్మార్ట్ ఫోన్లలో ఇన్ స్టాలేషన్ అనంతర సైబర్ దాడులను గుర్తించి, వాటి ప్రభావాన్ని తగ్గించే అనుకూల వ్యవస్థ'పై ఆయన అధ్యయనం చేసి, సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న కంప్యూటర్ సైన్స్ అండ్ సిస్టమ్స్ ఇంజనీరింగ్ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ఎం. కిరీట్ ముప్పవరం బుధవారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు. ఈ సిద్ధాంత వ్యాసం, అప్లికేషన్ ఇన్ స్టాలేషన్ తరువాత తలెత్తే కొత్త ముప్పుల నుంచి ఆండ్రాయిడ్ స్మార్ట్ ఫోన్ భద్రతను బలోపేతం చేయడంపై దృష్టి సారిస్తుందని తెలియజేశారు. ఈ పరిశోధన, నకిలీ అప్లికేషన్లు, మ్యాన్-ఇన్-ది-డిస్క్ దాడులు, రీప్యాకేజింగ్, ప్రివిలేజ్ ఎస్కలేషన్, యూఐ స్పూఫింగ్ వంటి ముప్పుల ను నిజ సమయంలో గుర్తించడానికి, ప్రవర్తనా పర్యవేక్షణ, మెషిల్ లెర్నింగ్, రిస్క్-ఆధారిత ప్రతిస్పందన యంత్రాంగాల ను మిళితం చేసే ఒక అనుకూల భద్రతా ఫ్రేమ్ వర్క్ ను అభివృద్ధి చేసిందన్నారు. ప్రతిపాదిత పద్ధతులు నకిలీ-యాప్ గుర్తింపు లో 95.83 శాతం ఖచ్చితత్వాన్ని, వీఈణ దాడి గుర్తింపులో 97.33 శాతం ఖచ్చితత్వాన్ని సాధించగా, డైనమిక్ సెక్యూరిటీ అసెస్ మెంట్ ఫ్రేమ్ వర్క్ 94.7 శాతం గుర్తింపు ఖచ్చితత్వాన్ని నమోదు చేసి, ఇన్ స్టాలేషన్ తరువాత జరిగే విజయవంతమైన దాడులను గణనీయంగా తగ్గించినట్టు వివరించారు. ఈ పరిశోధనను బెంచ్ మార్క్ డేటాసెట్లను ఉపయోగించి ధృవీకరించారని, ఇది కనిష్ట వనరుల వినియోగంతో మెరుగైన దాడి నివారణను ప్రదర్శించి, వనరుల కొరత ఉన్న స్మార్ట్ ఫోన్లలో ఆచరణాత్మక వినియోగానికి దాని సామర్థ్యాన్ని ప్రస్ఫుటీకరిస్తోందన్నారు. డాక్టర్ విజయ్ సిద్ధాంత వ్యాసం పీహెచ్.డీ. పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం హైదరాబాదు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, కంప్యూటర్ సైన్స్ అండ్ సిస్టమ్స్ ఇంజనీరింగ్ విభాగాధిపతి డాక్టర ఎస్.మహబూబ్ బాషా, పలు విభాగాల అధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు అభినందించినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.



## సమస్యల సాధనకు సెప్టెంబర్ 1న మహాధర్నా

**రాయికల్, ఆగస్టు 26 (తెలంగాణ వాణి):**
ఉద్యోగ, ఉపాధ్యాయుల అపరిష్కృత సమస్యల పరిష్కారం కోసం సెప్టెంబర్ 1న హైదరాబాద్‌లో మహాధర్నా నిర్వహించనున్నట్లు పీఆర్టీయూ టీఎస్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బోయినపల్లి ఆనంద్‌రావు, యాళ్ల అమర్‌నాథ్‌రెడ్డి తెలిపారు. రాయికల్‌లో నిర్వహించిన మండల శాఖ నూతన కార్యవర్గ ఎన్నిక సమావేశంలో వారు మాట్లాడుతూ పీఆర్సీ వెంటనే ప్రకటించాలని, సీపీఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని, పెండింగ్ డీఏలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం పదేళ్లుగా సంఘ బలోపేతానికి కృషి చేసిన రాపర్తి నర్సయ్యను సన్మానించారు. కార్యక్రమంలో పీఆర్టీయూ నాయకులు, సభ్యులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు పొన్నం రమేష్, కుంబాల శ్రీనివాస్, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు కన్నవేని మల్లారెడ్డి, రాష్ట్ర కార్యదర్శి గాజంగి రాజేశం,జాదవ్ వసంత రావు రాజ్ మహమ్మద్, జగిత్యాల రూరల్ అధ్యక్షులు రాచర్ల చంద్ర శేఖర్,మాజీ అధ్యక్షులు రాపర్తి నర్సయ్య, చెట్పల్లి బాపు రావు, ఉసకోల రాము, మాచర్ల మహేష్,తాటిపాముల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## రక్షాబంధన్ వేడుకల్లో దేశ రక్షణపై ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలి



**రాయికల్, ఆగస్టు 26 (తెలంగాణ వాణి):**
దేశ ఔన్నత్యం, అభివృద్ధి కోసం ప్రతి భారతీయుడు తన బాధ్యతను గుర్తించి పనిచేయాలని ఆర్ఎస్ఎస్ తెలంగాణ ప్రాంత సహకార్యవాహ్ ప్రముఖ్ తిరుమల్ జీ పిలుపునిచ్చారు. రాయికల్ బాలికల ఉన్నత పాఠశాలలో ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్షాబంధన్ వేడుకల్లో ఆయన ముఖ్య వక్తగా పాల్గొని మాట్లాడారు. 2047 నాటికి అభివృద్ధి చెందిన భారత్ లక్ష్యంగా దేశం ముందుకు సాగుతోందని, సామాజిక ఐక్యత, క్రమశిక్షణతో సమాజాన్ని బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. కుటుంబ రక్షణతో పాటు దేశ రక్షణను కూడా ప్రతి ఒక్కరూ బాధ్యతగా స్వీకరించాలని సూచించారు. యువత దేశభక్తి, సామాజిక సేవలో ముందుండాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో స్వయంసేవకులు, విద్యార్థులు, పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.

## రాంప్ పథకంపై జమ్మికుంటలో అవగాహన



**జమ్మికుంట, ఆగస్టు 26 (తెలంగాణ వాణి ప్రతినిధి):**
రైజింగ్ యాక్సిలరేటెడ్ ఎంఎస్ఎంఈ పెర్ఫార్మెన్స్ (రాంప్) పథకంలో భాగంగా జమ్మికుంట కృషి విజ్ఞాన కేంద్రం (కేవీకే) ఆధ్వర్యంలో బుధవారం మార్కెట్, ఆర్థిక అవకాశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. రైతులు, సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల ప్రతినిధులు, గ్రామీణ వ్యాపారవేత్తలకు మార్కెట్ అవకాశాలు, రుణ సదుపాయాలు, ఆర్థిక వనరులు, వ్యాపారాభివృద్ధిపై నిపుణులు అవగాహన కల్పించారు. వ్యవసాయ వ్యర్థాలతో బయోచార్ తయారీ, వినియోగం, నేల నాణ్యత మెరుగుదల తదితర అంశాలపై శిక్షణ ఇచ్చారు. రైతులు, యువత వ్యవసాయ ఆధారిత ఉపాధి, విలువ ఆధారిత ఉత్పత్తుల వైపు దృష్టి సారించాలని సూచించారు. కార్యక్రమంలో రిటైర్డ్ ప్రొఫెసర్ డాక్టర్ ఆరిఫ్ ఖాన్, కేవీకే హెడ్ డాక్టర్ ఎన్. వెంకటేశ్వరరావు, శాస్త్రవేత్తలు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విశ్వకర్మ కార్పెంటర్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కమిటీ ప్రమాణ స్వీకారం



**జమ్మికుంట, ఆగస్టు 26 (తెలంగాణ వాణి ప్రతినిధి):**
జమ్మికుంట పట్టణంలో విశ్వకర్మ కార్పెంటర్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ఉమ్మడి కరీంనగర్ జిల్లా కేడీసీసీ బ్యాంక్ వైస్ చైర్మన్ పింగిలి రమేష్, మాజీ మున్సిపల్ చైర్మన్ తక్కళ్లపల్లి రాజేశ్వర్‌రావు హాజరై నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలిపారు. కార్పెంటర్ వృత్తిదారుల సమస్యల పరిష్కారం, సంక్షేమం కోసం నూతన కమిటీ ఐక్యంగా కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు, కార్పెంటర్ వృత్తిదారులు, నాయకులు, పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.

## పాత్రికేయుడు అయిత రాధాకృష్ణ కుమార్తె నిశ్చితార్థానికి వొడితల ప్రణవ్



**జమ్మికుంట, ఆగస్టు 26 (తెలంగాణ వాణి ప్రతినిధి):**
సీనియర్ పాత్రికేయుడు, నినాదం రిపోర్టర్ అయిత రాధాకృష్ణ కుమార్తె నిశ్చితార్థ వేడుకకు హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి వొడితల ప్రణవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన వధూవరులను ఆశీర్వదించి, వారి భవిష్యత్ జీవితం సుఖసంతోషాలతో సాగాలని ఆకాంక్షించారు. అనంతరం రాధాకృష్ణ కుటుంబ సభ్యులతో కలిసి నిశ్చితార్థ వేడుకలో పాల్గొన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, పాత్రికేయులు, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు పాల్గొన్నారు.

# యూపీఐ పేమెంట్స్‌ది చారిత్రాత్మక విజయం



**హైదరాబాద్, ఆగస్టు 26 (తెలంగాణ వాణి ప్రతినిధి):**
డిజిటల్ ఇండియా కార్యక్రమంలో భాగంగా యూపీఐ పేమెంట్స్ విధానాన్ని ప్రవేశపెట్టి పదేళ్లు పూర్తయిన సందర్భంగా ప్రజల అభిప్రాయాలను తెలుసుకునేందుకు బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇన్‌చార్జి రవికుమార్ యాదవ్ శేరిలింగంపల్లి శ్రీరామ్‌నగర్ ఏ బ్లాక్‌లోని వీధి వ్యాపారులు, కూరగాయల మార్కెట్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా రవికుమార్ యాదవ్ మాట్లాడుతూ.. పదేళ్ల క్రితం కేంద్ర ప్రభుత్వం, ప్రధాని నరేంద్ర మోదీ తీసుకొచ్చిన యూపీఐ పేమెంట్స్ విధానం నేడు దేశ వ్యాప్తంగా విస్తృతంగా వినియోగంలోకి వచ్చిందన్నారు. కూరగాయల వ్యాపారులు, టీ దుకాణాలు, చిన్న కిరాణా షాపుల నుంచి పెద్ద వ్యాపార సంస్థల వరకు యూపీఐ ద్వారా చెల్లింపులు జరుగుతున్నాయని తెలిపారు. తాను స్వయంగా కూరగాయలు, టీ కొనుగోలు చేసి యూపీఐ ద్వారా చెల్లించినట్లు చెప్పారు. యూపీఐ వల్ల చిల్లర సమస్యలు తగ్గడంతో పాటు డిజిటల్ చెల్లింపులు సులభతరమయ్యాయని వ్యాపారులు, వినియోగదారులు చెబుతున్నారని పేర్కొన్నారు. యూపీఐను తొలినాళ్లలో విమర్శించిన వారు సైతం ప్రస్తుతం అదే విధానాన్ని వినియోగిస్తున్నారని, దేశంలో వచ్చిన సాంకేతిక మార్పులను విమర్శించే ముందు వాటి ప్రయోజనాలను పరిశీలించాలని సూచించారు. కార్యక్రమంలో ఓబుల్‌రెడ్డి, ఎల్లారెడ్డి, ఎయిర్‌టెల్ వెంకటేష్, రమేష్‌యాదవ్, వెంకటేష్ తదితర స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ ప్రారంభం



**ఆదిలాబాద్, ఆగస్టు 26 (తెలంగాణ వాణి ప్రతినిధి):**
తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని మావల మండలం బట్టిసావర్గం గ్రామంలో ఆదిలాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ బోరంచు శ్రీకాంత్‌రెడ్డి ప్రారంభించారు. గ్రామ సర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డితో కలిసి లబ్ధిదారులకు నూతన స్మార్ట్ రేషన్ కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సారథ్యంలో అర్హులైన పేదలందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు పారదర్శకంగా, సకాలంలో అందించడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. పేదలకు ఉచితంగా సన్నబియ్యం అందిస్తూ సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని తెలిపారు. అనంతరం గ్రామంలోని వీవో భవనంతో పాటు నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇళ్లను పరిశీలించారు. ఈ కార్యక్రమాల్లో రేషన్ డీలర్ మోహన్ రెడ్డి, రాజన్న, వడ్డే కృష్ణ, బట్టు ఊశన్న, రవిరెడ్డి, కొరటి ప్రభాకర్, అన్నం సంటెన్నా, దత్తు, అలీమ్ తదితరులు పాల్గొన్నారు.

# దోరకుంట వద్ద ఘోర రోడ్డు ప్రమాదం



**మంత్రి ఉత్తమ్, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి దిగ్భ్రాంతి**

**కోదాడ, ఆగస్టు 26 (తెలంగాణ వాణి):**
సూర్యాపేట జిల్లా కోదాడ మండలం దోరకుంట సమీపంలోని హైదరాబాద్--విజయవాడ జాతీయ రహదారిపై తెల్లవారుజామున జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంపై రాష్ట్ర మంత్రి కెప్టెన్ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోదాడ ఎమ్మెల్యే ఎన్. పద్మావతి రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. కంటైనర్‌ను ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు ఢీకొన్న ఘటనలో పలువురు మృతి చెందడం విషాదకరమన్నారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు. క్షతగాత్రుల ఆరోగ్య పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సూచించారు. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

# జైపూర్ పోలీస్ స్టేషన్‌లో డీసీపీ తనిఖీ




**మంచిర్యాల, ఆగస్టు 26 (తెలంగాణ వాణి):**
వార్షిక తనిఖీల్లో భాగంగా మంచిర్యాల డీసీపీ ఎగ్గడి భాస్కర్ జైపూర్ పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్ పరిసరాలు, స్వాధీనం చేసుకున్న వాహనాలు, రిసెప్షన్ కేంద్రం, కేసుల రికార్డులను పరిశీలించారు. పెండింగ్ కేసుల దర్యాప్తు పురోగతిపై సీఐ నవీన్, ఎస్ఐ భూమేష్‌లను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ సిబ్బంది అప్రమత్తంగా విధులు నిర్వహిస్తూ శాంతిభద్రతలను కాపాడాలని సూచించారు. గ్రామాల్లో పర్యటిస్తూ ప్రజలతో సత్సంబంధాలు పెంచుకోవాలని, మత్తు పదార్థాల నిర్మూలనకు కృషి చేయాలని ఆదేశించారు. రహదారి భద్రతపై అవగాహన కల్పించడంతో పాటు హెల్మెట్, సీటుబెల్ట్ వినియోగంపై ప్రచారం చేయాలని తెలిపారు. గ్రామాల్లో సీసీ కెమెరాల ఏర్పాటుకు ప్రాధాన్యత ఇవ్వాలని, రాత్రి వేళల్లో పెట్రోలింగ్‌ను ముమ్మరం చేయాలని సూచించారు. అనంతరం పోలీస్ స్టేషన్ ఆవరణలో అధికారులతో కలిసి మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఏసీపీ వెంకటేశ్వర్లు, సీఐ నవీన్, ఎస్ఐ భూమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఇంటింటా ఫీవర్ సర్వే



**వనపర్తి, ఆగస్టు 26 (తెలంగాణ వాణి ప్రతినిధి):**
వనపర్తి జిల్లా గాంధీనగర్‌లో డెంగ్యూ అనుమానిత లక్షణాలతో ఎనిమిదేళ్ల బాలిక మృతి చెందిన నేపథ్యంలో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ భాస్కర్ నాయక్ ప్రాంతాన్ని సందర్శించి పరిస్థితిని సమీక్షించారు. వ్యాధి ప్రబలకుండా 18, 19, 20 వార్డుల్లో ఆరోగ్య సిబ్బందితో ఇంటింటా ఫీవర్ సర్వే నిర్వహించారు. ఇళ్లలో పైరేత్రం స్ప్రే చేయడంతో పాటు నిల్వ నీటిలో దోమల లార్వాలను గుర్తించి నిర్మూలించారు. అనుమానిత లక్షణాలున్న వారి రక్త నమూనాలను సేకరించి తెలంగాణ డయాగ్నస్టిక్స్‌కు పంపించారు. కార్యక్రమంలో వైద్యాధికారులు, ఆరోగ్య విస్తరణ అధికారులు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, యాంటీ లార్వా బృందం, బ్రీడింగ్ చెకర్లు తదితరులు పాల్గొన్నారు.



## భక్తిశ్రద్ధలతో పోచమ్మ బోనాలు

**గోపాల్‌పేట, ఆగస్టు 26 (తెలంగాణ వాణి ప్రతినిధి):**
గోపాల్‌పేట మండల కేంద్రంలో పోచమ్మ తల్లి బోనాల ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. మహిళలు సంప్రదాయబద్ధంగా బోనాలు సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ప్రజలు సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మవారిని ప్రార్థించారు. కార్యక్రమాన్ని నిర్వాహకులు, గ్రామ పెద్దలు, యువత సహకారంతో విజయవంతంగా నిర్వహించారు.

## కొల్లూరులో వైభవంగా శ్రీ వేంకటేశ్వరస్వామి కల్యాణ మహోత్సవం



**తెల్లాపూర్, ఆగస్టు 26 (తెలంగాణ వాణి ప్రతినిధి):**
శ్రవణ నక్షత్రాన్ని పురస్కరించుకుని కొల్లూరు గ్రామంలోని శ్రీ భూదేవి సమేత శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో బుధవారం స్వామివారి కల్యాణ మహోత్సవాన్ని భక్తిశ్రద్ధలతో వైభవంగా నిర్వహించారు. ఉదయం 10.30 గంటలకు ఆలయ అర్చకుల ఆధ్వర్యంలో కల్యాణ వేడుకలు ఘనంగా జరిగాయి. సందర్భంగా భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. గోవింద నామస్మరణతో ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. కల్యాణ మహోత్సవం అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలతో పాటు అన్నప్రసాదాన్ని పంపిణీ చేశారు. ఆలయ నిర్వాహకులు, అర్చకులు, భక్తుల సహకారంతో కార్యక్రమం విజయవంతంగా జరిగింది.

## మిలాద్ ఉన్ నబీ సందర్భంగా ప్రజలకు ఎస్పీ శుభాకాంక్షలు



**ఆదిలాబాద్, ఆగస్టు 26 (తెలంగాణ వాణి ప్రతినిధి):**
మిలాద్ ఉన్ నబీ సందర్భంగా ఆదిలాబాద్ పట్టణంలో నిర్వహించిన ర్యాలీ బందోబస్తును జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ పరిశీలించారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులతో పాటు జిల్లా ప్రజలకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ర్యాలీ ప్రశాంతంగా జరిగేలా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్లు ఎస్పీ తెలిపారు. శాంతిభద్రతలను నిరంతరం పర్యవేక్షిస్తూ ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులను అప్రమత్తం చేశామన్నారు. ప్రజలు పోలీసులకు సహకరిస్తూ శాంతి, సోదరభావం, సామరస్యంతో పండుగను జరుపుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి, పట్టణ సీఐలు, ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు

## ఇబ్రహీంపట్నం మండల బీజేపీ ఇన్‌చార్జిగా రాపెల్లి సురేష్

**ఇబ్రహీంపట్నం, ఆగస్టు 26 (తెలంగాణ వాణి విలేకరి):**



జగిత్యాల జిల్లాలో బీజేపీని మండల, బూత్ స్థాయిల్లో మరింత బలోపేతం చేసే చర్యల్లో భాగంగా ఇబ్రహీంపట్నం మండల పార్టీ ఇన్‌చార్జిగా రాపెల్లి సురేష్‌ను నియమించారు. జిల్లా అధ్యక్షుడు యాదగిరి బాబు వివిధ మండలాలకు ఇన‌చార్జులను నియమిస్తూ నిర్ణయం తీసుకున్నారు. మండలంలో కార్యకర్తలను సమన్వయం చేయడం, పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం, బూత్ స్థాయి సంస్థాగత నిర్మాణాన్ని బలోపేతం చేయడం ఇన్‌చార్జుల బాధ్యతలని పార్టీ నాయకులు తెలిపారు. కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు స్థానిక సమస్యలపై పోరాటాలు నిర్వహిస్తామని పేర్కొన్నారు.

## ఉద్యోగుల సమస్యలపై ఐక్య పోరాటం




**మంచిర్యాల, ఆగస్టు 26 (తెలంగాణ వాణి):**
ఉద్యోగులు, ఉపాధ్యాయులు, కార్మికులు, పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి ఐక్యంగా ఉద్యమించాలని టీజీఈజేఏసీ మంచిర్యాల జిల్లా నాయకులు పిలుపునిచ్చారు. బుధవారం మంచిర్యాలలోని టీఎన్జీవో సమావేశ భవనంలో జిల్లా రెండో సన్నాహక సమావేశం జిల్లా చైర్మన్ గడియారం శ్రీహరి, సెక్రటరీ జనరల్ వనజారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పెండింగ్‌లో ఉన్న పీఆర్సీ అమలు, ఆరు విడతల డీఏ విడుదల, ఈహెచ్ఎస్ అమలు, పెండింగ్ బిల్లుల చెల్లింపు, సీపీఎస్ రద్దు వంటి సమస్యలపై చర్చించారు. ఉద్యోగ సంఘాలకు గుర్తింపు కల్పించి, సమస్యలను చర్చల ద్వారా పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు. సమస్యల సాధనకు అన్ని ఉద్యోగ సంఘాలతో సమన్వయం చేసుకుని తదుపరి కార్యాచరణ చేపట్టాలని నిర్ణయించారు. సమావేశంలో వివిధ ఉద్యోగ సంఘాల నాయకులు, ప్రతినిధులు పాల్గొన్నారు.

## మిలాద్-ఉన్-నబీ సందర్భంగా ఘనంగా ర్యాలీ



**మంచిర్యాల, ఆగస్టు 26 (తెలంగాణ వాణి):**
మహ్మద్ ప్రవక్త జన్మదినాన్ని పురస్కరించుకుని మంచిర్యాల పట్టణంలో ముస్లిం సోదరులు ఘనంగా మిలాద్-ఉన్- నబీ ర్యాలీ నిర్వహించారు. బెల్లంపల్లి చౌరస్తా వద్ద ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్‌సాగర్‌రావు, మాజీ డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ ఆధ్వర్యంలో ముస్లిం సోదరులకు పండ్లు, వాటర్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మేయర్ ధర్ని మధుకర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రామగిరి బానేష్, జిల్లా మైనారిటీ అధ్యక్షుడు ఖలీద్, నాయకులు, కార్పొరేటర్లు, కో-ఆప్షన్ సభ్యులు, మాజీ కౌన్సిలర్లు, మైనారిటీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. అనంతరం ముస్లిం సోదర, సోదరీమణులకు మిలాద్ ఉన్ నబీ శుభాకాంక్షలు తెలిపారు.

## కాంగ్రెస్ సేవాదల్ ఆధ్వర్యంలో హార్దికర్ వర్ధంతి వేడుకలు



**మందమర్రి ఆగస్టు 26 (తెలంగాణ వాణి )**
అఖిల భారత కాంగ్రెస్ సేవాదళ్ వ్యవస్థాపకులు డా. ఎస్.ఎస్ హార్దికర్ వర్ధంతి సందర్భంగా బుధవారం మందమర్రి పట్టణ సేవాదళ్ అధ్యక్షులు సోతుకు ఉదయ్ కుమార్ ఆధ్వర్యంలో వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వ హించారు. ఈ సందర్బంగా హార్దికర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో సేవాదళ్ జిల్లా ఉపాధ్యక్షుడు ఎం డి.పాషా,ఎస్సీ సెల్ మాజీ చైర్మన్ సంఘీ సంతోష్,మాజీ పట్టణ అధ్యక్షులు మంకు రమేష్,యువజన కాంగ్రెస్ నాయకుడు రాయబారపు కిరణ్,మొగిలిచర్ల రాజేష్,ఇప్ప శ్రీనివాస్,నీలం చిరంజీవి,సూరం శ్రీనివాస్,వాల్మీకి శ్రీధర్,నరసయ్య,దుర్గం రవి,ఎర్రం తిరుపతి,అవునూరి నాగరాజు పాల్గొన్నారు.

## తీజ్ పండుగ వేడుకల్లో గంగాధర్ రెడ్డి



**హైదరాబాద్/శేరిలింగంపల్లి, ఆగస్టు 26 (తెలంగాణ వాణి)**
: మైసిగండిలో నిర్వహించిన తీజ్ పండుగ వేడుకల్లో గచ్చిబౌలి మాజీ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తీజ్ పండుగ గిరిజనుల సంస్కృతి, సంప్రదాయాలు, విశ్వాసాలు, ఐక్యతకు ప్రతీక అన్నారు. గిరిజనుల హక్కులు, సంక్షేమంతో పాటు వారి సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణకు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘాల ప్రతినిధులు, సీనియర్ నాయకులు శ్రీరాములు, తులసి రామ్, అర్జున్ , ప్రకాష్, రంగస్వామి, గోవర్ధన్, రవీంద్ర, రాజు, గోపాల్, పరమేశ్, టీకి లాల్, శారద, నందిని, ఇందు, స్థానిక నేతలు, ప్రజలు, మహిళలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## నూతన బ్రిడ్జి నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలి

**శిథిలావస్థకు చేరిన వంతెనపై సీపీఎం ఆందోళన**



**బోయినిపల్లి, ఆగస్టు 26 (తెలంగాణ వాణి ప్రతినిధి):**
బోయినిపల్లి--కొదురుపాక రహదారిలో శిథిలావస్థకు చేరి ప్రమాదకరంగా మారిన పాత వంతెన స్థానంలో తక్షణమే నూతన బ్రిడ్జి నిర్మించాలని సీపీఎం మండల కమిటీ డిమాండ్ చేసింది. వంతెన దెబ్బతినడంతో నిత్యం రాకపోకలు సాగించే వాహనదారులు, ప్రజలు భయాందోళనకు గురవుతున్నారని నాయకులు తెలిపారు. చొప్పదండి ఎమ్మెల్యే ప్రత్యేక చొరవ తీసుకుని నిధులు మంజూరు చేయించి యుద్ధప్రాతిపదికన నిర్మాణ పనులు చేపట్టాలని కోరారు. ప్రభుత్వం స్పందించకపోతే ప్రజలతో కలిసి ఆందోళన చేపడతామని హెచ్చరించారు. సమావేశంలో సీపీఎం మండల కన్వీనర్ గురిజాల శ్రీధర్, గ్రామస్థులు పాల్గొన్నారు.

# కోడెల సంరక్షణలో నిర్లక్ష్యానికి తావులేదు

**గోశాలను సందర్శించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

**వేములవాడ, ఆగస్టు 26 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
: రాజన్న ఆలయానికి భక్తులు సమర్పించే కోడెలు, ఆవుల సంరక్షణలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావులేదని రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ స్పష్టం చేశారు. బుధవారం వేములవాడ గోశాలను సందర్శించి, ఇటీవల ఐదు కోడెలు మృతి చెందిన ఘటనపై అధికారులతో సమీక్షించారు.ఘటనపై సమగ్ర విచారణకు ఆదేశించామని, మానవ తప్పిదం లేదా నిర్లక్ష్యం





ఉన్నట్లు తేలితే బాధ్యులపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. కొత్తగా వచ్చే కోడెలను 15 రోజుల పాటు క్వారంటైన్‌లో ఉంచి, అనంతరం వయసు ఆధారంగా వేర్వేరుగా సంరక్షించాలని ఆదేశించారు. పరిశుభ్రత, నాణ్యమైన పశుగ్రాసం, తాగునీరు, పశు వైద్య సేవలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఆధునిక సౌకర్యాలతో నూతన గోశాల నిర్మాణానికి 40 ఎకరాల స్థలం సేకరించామని, క్యాబినెట్ ఆమోదం లభించిందని ఆది శ్రీనివాస్ తెలిపారు. త్వరలో నిర్మాణ పనులు ప్రారంభిస్తామని పేర్కొన్నారు.

# వేములవాడలో ఘనంగా మిలాద్ ఉన్ నబీ వేడుకలు

**పట్టణంలో ముస్లింల భారీ ర్యాలి**

**వేములవాడ,ఆగస్టు 26 (తెలంగాణ వాణి ప్రతినిధి) :**
మహమ్మద్ ప్రవక్త జన్మదినాన్ని పురస్కరించుకుని వేములవాడ పట్టణంలో ముస్లింలు మిలాద్ ఉన్ నబీ వేడుకలను బుధవారం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలో భారీ ర్యాలీ చేపట్టారు. తిప్పాపూర్ వంతెన నుంచి ప్రారంభమైన ఈ ర్యాలీ రెండో బైపాస్ రోడ్డు, సుభాష్‌నగర్, విశాల షాపింగ్ మాల్ మీదుగా కోరుట్ల బస్టాండ్ వరకు సాగింది.?ఈ సందర్భంగా మత పెద్దలు మాట్లాడుతూ ప్రవక్త మహమ్మద్ బోధించిన శాంతి, కరుణ, సౌభ్రాతృత్వం ప్రపంచ మానవాళికి ఆదర్శప్రాయమని పేర్కొన్నారు. ఆయన చూపిన సన్మార్గంలో నడుస్తూ విశ్వశాంతికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. పట్టణ ముస్లిం కమిటీ అధ్యక్షుడు మహమ్మద్ అక్రమ్ మాట్లాడుతూ వేములవాడ గంగా-జమునా తహజీబ్‌కు ప్రతీకగా నిలుస్తోందని, హిందూ-ముస్లింలు ఎల్లప్పుడూ సోదరభావంతో కలిసిమెలిసి ఉంటారని అన్నారు.



భవిష్యత్తులోనూ ఇదే ఐక్యమత్యాన్ని కొనసాగించాలని ఆకాంక్షించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా వేములవాడ డీఎస్పీ శ్రీనివాసులు, పట్టణ సీఐ వీరప్రసాద్ పర్యవేక్షణలో పోలీసులు పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కో-ఆప్షన్ సభ్యులు పీర్ మొహమ్మద్, మసీద్ కమిటీ అధ్యక్షులు నవాబ్ ఖాన్, గౌస్ ఉద్దీన్, మహమ్మద్ ఖయ్యూంతో పాటు పెద్ద సంఖ్యలో ముస్లింలు పాల్గొన్నారు.

# ఘనంగా నల్లాల ఓదెలు--భాగ్యలక్ష్మి పెళ్లిరోజు వేడుకలు

**పెద్దపల్లి, ఆగస్టు 26 (తెలంగాణ వాణి జిల్లా ప్రతినిధి)**
చెన్నూరు మాజీ ఎమ్మెల్యే, మాజీ ప్రభుత్వ విప్ నల్లాల ఓదెలు, మంచిర్యాల మాజీ జడ్పీ చైర్‌పర్సన్ నల్లాల భాగ్యలక్ష్మి దంపతుల పెళ్లిరోజు వేడుకలు మందమర్రి ఫామ్‌హౌస్‌లో ఘనంగా నిర్వహించారు. 1979--80లో వారితో కలిసి చదువుకున్న పూర్వ విద్యార్థులు, మిత్రులు పెద్ద సంఖ్యలో హాజరై దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నల్లాల ఓదెలును సన్మానించి పూలమాలలు, బొకేలతో అభినందించారు. అనంతరం దంపతులు మిత్రులతో కలిసి సహపంక్తి భోజనాల్లో పాల్గొన్నారు. ఎన్నో ఏళ్ల తర్వాత పూర్వ విద్యార్థులు ఒకచోట చేరడంతో వేడుకలు ఆత్మీయంగా సాగాయి. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కౌశిక్ హరి, మాధవి, పద్మ, సురేఖ, సీనియర్



జర్నలిస్ట్ జబ్బర్ ఖాన్, జక్కం సత్యనారాయణ, గీత భారతి, శ్యాములు, నర్సింగ్, రాజేశం, ఎస్.ఎస్. స్వామి, రాజగోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎల్ఎండీ మినీ బీచ్‌లో విషాదం.. స్నేహితులను కలిసేందుకు వచ్చి యువకుడి మృతి



**తిమ్మాపూర్ ఆగస్టు 26, (తెలంగాణ వాణి ప్రతినిధి )**
తిమ్మాపూర్ మండలంలోని లోయర్ మానేరు డ్యామ్ (ఎల్ఎండీ) మినీ బీచ్ వద్ద విషాదకర ఘటన చోటుచేసుకుంది. స్నేహితుడిని కలిసేందుకు కరీంనగర్‌కు వచ్చిన ఓ యువకుడు సరదాగా గడిపేందుకు ఎల్ఎండీ బీచ్‌కు వెళ్లి ప్రమాదవశాత్తు నీటిలో మునిగి మృతి చెందాడు.వివరాల్లోకి వెళ్తే.. తిమ్మాపూర్ మండలంలోని శ్రీ చైతన్య ఇంజినీరింగ్ కళాశాలలో పనిచేస్తున్న దుగ్గలం రేవంత్‌ను కలిసేందుకు ఆయన స్నేహితులు కరీంనగర్‌కు వచ్చారు. మచిలీపట్నం గొడుగుపేటకు చెందిన తేడంకి పృథ్వీరాజు (29), విజయవాడ ఎన్ఆర్ఐ కాలేజీ ఫ్యాకల్టీ తేజ, కాకినాడ జేఎన్‌టీయూ ఫ్యాకల్టీ నానిబాబు కలిసి రేవంత్‌ను కలుసుకున్నారు. అనంతరం నలుగురు స్నేహితులు కలిసి సరదాగా సమయం గడిపేందుకు ఎల్ఎండీ మినీ బీచ్ ప్రాంతానికి వెళ్లారు. ఈ క్రమంలో పృథ్వీరాజు ప్రమాదవశాత్తు నీటిలోకి జారిపడి గల్లంతయ్యాడు. దీంతో మిగతా స్నేహితులు ఆందోళనకు గురై వెంటనే పోలీసులకు సమాచారం అందించారు.సమాచారం అందుకున్న స్థానిక ఈతగాళ్లు రంగంలోకి దిగి నీటిలో గాలింపు చేపట్టారు. కొంతసేపటి అనంతరం పృథ్వీరాజు మృతదేహాన్ని బయటకు తీశారు. అప్పటికే ఆయన మృతి చెందినట్లు గుర్తించారు.ఈ ఘటనతో పృథ్వీరాజు స్నేహితుల్లో విషాదం నెలకొంది. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఎల్ఎండీ పరిసరాల్లో పర్యాటకులు, సందర్శకులు నీటిలోకి వెళ్లేటప్పుడు అప్రమత్తంగా ఉండాలని స్థానికులు సూచిస్తున్నారు.

## మహాత్మ జ్యోతిరావు పూలే,డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాల ప్రతిష్టాపన కోసంభూమి పూజ

**సైదాపూర్:ఆగస్టు 26 (తెలంగాణ వాణి)**
కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండలం రాయికల్ గ్రామంలో గ్రామ సర్పంచ్ చాడ అఖిల మొదటగా కొబ్బరికాయ కొట్టి మహనీయుల విగ్రహా ల ప్రతిష్టాపన కోసం భూమి పూజ చేశారు.తరువాత వార్డు మెంబర్లు,మహాత్మ జ్యోతిరావు పూలే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బాబు జగ్జీవన్ రామ్ కమిటీ చైర్మన్ చాడ ప్రకాష్,డాక్టర్ గడప నాగయ్య అఖిలభారత అధ్యక్షులు జాతీయ సామా జిక న్యాయ ఫోరం,తెలంగా ణ రాష్ట్ర కో - కన్వీనర్ గడప రాజు స్వేరో,గురాల శ్రీనివాస్ రెడ్డి,ఈగ లక్ష్మీ నారాయణ,బత్తిని రాజ య్య,కోలకాని మైసయ్య, అంబేద్కర్ యువజన సంఘం





రాయికల్ వారి సౌజన్యంతో ముందుకు సాగిన ఈ కార్యక్రమం లో జి శ్రీనివాస్,కే.బాలరాజు,జి లచ్చయ్య,బి రవీందర్, యం. రాజయ్య,ఎస్.అశోక్, బి.ప్రవీన్,బి.అనిల్,జి. లక్ష్మణ్,రావుల రాజిరెడ్డి, కొమురయ్య,గ్రామ పెద్దలు, జి.దేవయ్య,జి.దుర్గయ్య,జె బాబు,జె స్వామి,యువకు లు,మహిళలు,కొబ్బరికా యలు కొట్టారు.మహాత్మా జ్యోతిరావు పూలే జ్ఞాన సూర్యుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అవార్డు 2026 గ్రహీత గడప రాజు స్వేరోభూమి పూజ కార్యక్రమానికి వచ్చిన రాయికల్ గ్రామ వాసులు, కులాలకు, మతాలకు, పార్టీలకు,అతీతంగా పాల్గొన్నందుకు పేరుపేరునా అంబేద్కర్ యువజన సంఘం ధన్యవాదాలు తెలిపింది.

# విదేశీ పర్యటనకు పెద్ద శంకరం పేట టీచర్

**పటాన్ చెరు/పెద్ద శంకరం పేట, ఆగస్టు 26, ( తెలంగాణ వాణి)**
తెలంగాణ విద్యాశాఖ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న అంతర్జాతీయ విద్యా పరిశోధన పర్యటనకు మెదక్ జిల్లా పెద్ద శంకరంపేటకు చెందిన ప్రభుత్వ సెకండరీ గ్రేడ్ టీచర్ (ఎస్ జి టీ ) బృంగి ప్రసన్న కుమార్ ఎంపికయ్యారు. ప్రపంచ స్థాయి విద్యా ప్రమాణాలు, నూతన బోధనా



పద్ధతులను క్షేత్రస్థా యిలో అధ్యయనం చేసేందుకు రాష్ట్రవ్యాప్తంగా ప్రతిభ కనబరి చిన ఉపాధ్యాయులను విద్యాశాఖ ఈ ప్రత్యేక కార్యక్రమం కింద ఎంపిక చేసింది. వచ్చే నెలలో వీరి పర్యటన ఉంటుంది



## వేములవాడలో ఘనంగా మిలాద్ ఉన్ నబీ వేడుకలు

**పట్టణంలో ముస్లింల భారీ ర్యాలీ**

**వేములవాడ, ఆగస్టు 26 (తెలంగాణ వాణి ప్రతినిధి):**
మహమ్మద్ ప్రవక్త జన్మదినాన్ని పురస్కరించుకుని వేములవాడలో మిలాద్ ఉన్ నబీ వేడుకలను ముస్లింలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తిప్పాపూర్ వంతెన నుంచి కోరుట్ల బస్టాండ్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. మత పెద్దలు మాట్లాడుతూ ప్రవక్త మహమ్మద్ బోధించిన శాంతి, కరుణ, సౌభ్రాతృత్వాన్ని పాటించాలని పిలుపునిచ్చారు. వేములవాడ గంగా--జమునా తహజీబ్‌కు ప్రతీకగా నిలుస్తోందని ముస్లిం కమిటీ అధ్యక్షుడు మహమ్మద్ అక్రమ్ అన్నారు. ర్యాలీ సందర్భంగా పోలీసులు పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కో-ఆప్షన్ సభ్యులు పీర్ మొహమ్మద్, మసీద్ కమిటీ అధ్యక్షులు నవాబ్ ఖాన్, గౌస్ ఉద్దీన్, మహమ్మద్ ఖయ్యూంతో పాటు పెద్ద సంఖ్యలో ముస్లింలు పాల్గొన్నారు.

## వైభవంగా తాపాల లక్ష్మీనరసింహస్వామి తిరుకల్యాణం



**తిమ్మాపూర్, ఆగస్టు 26 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
: తిమ్మాపూర్‌లోని శ్రీశ్రీశ్రీ తాపాల లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో 22వ బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం స్వామివారి తిరుకల్యాణ మహోత్సవాన్ని వేద మంత్రోచ్చారణల నడుమ వైభవంగా నిర్వహించారు. ముత్యాల తలంబ్రాలతో మధ్యాహ్నం 12.15 నుంచి 2.30 గంటల వరకు కల్యాణ క్రతువు కొనసాగింది. ప్రధాన అర్చకులు తిరునగరి వేంకటాద్రి స్వామి పర్యవేక్షణలో అర్చక బృందం శాస్త్రోక్తంగా కార్యక్రమాన్ని నిర్వహించింది. అనంతరం ఆలయ అభివృద్ధికి సేవలందించిన తొలి కార్యవర్గ సభ్యులను సన్మానించారు. భక్తుల కోసం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో సామూహిక అన్నదానం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఆలయ పాలకవర్గ సభ్యులు, ప్రజాప్రతినిధులు, కరీంనగర్, తిమ్మాపూర్ మండలాల భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ భద్రాంజనేయ స్వామి ఆలయ పునఃప్రతిష్ఠ



**పెద్దపల్లి, ఆగస్టు 26 (తెలంగాణ వాణి జిల్లా ప్రతినిధి):**
అంతర్గాం మండలం టీటీఎస్ అంతర్గాం గ్రామంలోని శ్రీ భద్రాంజనేయ స్వామి ఆలయ పునఃప్రతిష్ఠ మహోత్సవం బుధవారం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. గణపతి పూజ, హోమాలు, వాస్తు పూజ, పూర్ణాహుతి, హారతి తదితర ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ చేపట్టారు. గ్రామ ప్రజలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ అంగోతు రవి నాయక్‌తో పాటు సీఐ, ఎస్ఐ, ఆలయ నిర్వాహకులు, భక్తులు పాల్గొన్నారు.

## కరెంటు షాక్‌తో భవన నిర్మాణ కార్మికుడు బలి

**హుజూర్ నగర్ ఆగస్టు 26 తెలంగాణ వాణి**
హుజూర్నగర్ పట్టణానికి చెందిన భవన నిర్మాణ కార్మికుడు .వెన్నబోయిన ఉదయ్ (39) విద్యుత్ షాక్‌కు గురై మృతి చెందారు బుధవారం ఉదయం మటన్ మార్కెట్ పరిధిలోని గుండా గోపి ఇంటి నిర్మాణం వద్ద బిల్డింగ్ నిర్మాణ పని చేస్తుండగా ఉదయ్ ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్‌కు గురై



మృతి చెందినట్లు సమాచారం. ఎస్సై నరేష్ కేసు నమోదు చేసి విచారణ నిర్వహించారు మృతుడి .కి భార్య పుణ్యవతి కుమారుడు .హేమంత్ కుమార్తె. ప్రణతి ఉన్నారు. అనంతరం ఉదయ్ మృత దేహాన్ని ఏరియా ఆసుపత్రికి తరలించి పోస్ట్ మార్టం నిర్వహించి బంధువులకు అప్పగించారు.

## 22-ఏ వివాదం.. రాహుల్ గాంధీకి ఏలేటి ఓపెన్ లెటర్

తెలంగాణలో సెక్షన్ 22-ఎ భూముల సంక్షోభంపై తక్షణమే జోక్యం చేసుకుని, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి కేబినెట్ నుండి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేస్తూ ఏఐసీసీ అగ్రనేత, లోక్ సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీకి తెలంగాణ బీజేఎల్పీ నాయకుడు ఏలేటి మహేశ్వర్ రెడ్డి బహిరంగ లేఖ రాశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవస్థీకృత భూ దోపిడీకి పాల్పడుతోందని అందువల్ల ధరణి డిజిటలైజేషన్ ఆడిట్ నివేదికను బహిరంగంగా విడుదల చేయడంతో పాటు, 2014 నుండి నేటి వరకు సెక్షన్ 22-ఎ కింద సర్వే నంబర్ల వారీగా చేసిన అన్ని చేర్పులు, తొలగింపులు, మార్పులను వివరిస్తూ ఒక అధికారిక శ్వేతపత్రాన్ని విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

తెలంగాణ వాణి
తెలుగు దినపత్రిక



## ఎస్ఐఆర్ రెండో దశ సవరణను విజయవంతం చేయాలి



**మహాదేవపూర్, ఆగస్టు 26 (తెలంగాణ వాణి):**
ఎస్ఐఆర్ రెండో దశ ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేయాలని కాంగ్రెస్ పార్టీ మహాదేవపూర్ మండల అధ్యక్షుడు కట్కం అశోక్ సూచించారు. రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి శ్రీనుబాబు ఆదేశాల మేరకు బుధవారం మండలంలోని చంద్రుపల్లి గ్రామంలో బీఎల్ఏలకు ఓటర్ల జాబితాను అందజేశారు. ఈ సందర్భంగా బీఎల్ఏల క్లస్టర్ సూపర్‌వైజర్ మెంగాని అశోక్‌తో కలిసి చంద్రుపల్లి బీఎల్ఏ కొండగొర్ల సంతోష్‌కు జాబితాను అందజేసి, ఓటర్ల జాబితాలో మార్పులు, చేర్పులు, సవరణలకు ఫారం-8, కొత్త ఓటర్ల నమోదుకు ఫారం-6ను సంబంధిత బీఎల్‌వోలకు అందజేయాలని సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటర్ల జాబితాలో ఉండేలా బీఎల్ఏలు బాధ్యతగా పనిచేయాలని కోరారు. మండల కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఎన్నికైన అనంతరం తొలిసారిగా చంద్రుపల్లి గ్రామానికి వచ్చిన కట్కం అశోక్‌ను సర్పంచ్ గుర్సింగ బాపు సాల్వ ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సురేందర్, సీనియర్ నాయకులు జాడి బాలమల్లు, సోదారి మల్లయ్య, బుడే లింగయ్య, జాడి రాజేందర్, పెద్ద సమ్మయ్య, రాజబాపు, మండల కాంగ్రెస్ నాయకులు మోతే సాంబయ్య, బుర్రి శివరాజు, సురేష్, బాపు, మహేష్ తదితరులు పాల్గొన్నారు

## ప్రశాంతంగా మిలాద్ ఉన్ నబీ ఊరేగింపు





**కరీంనగర్, ఆగస్టు 26 (తెలంగాణ వాణి):**
మిలాద్ ఉన్ నబీ పర్వదినాన్ని పురస్కరించుకుని కరీంనగర్ నగరంలో బుధవారం నిర్వహించిన ఊరేగింపు ప్రశాంతంగా, వైభవంగా సాగింది. ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేశారు. పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం స్థానిక పోలీసు అధికారులతో కలిసి ఊరేగింపు మార్గంలో భద్రతా ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించి పర్యవేక్షించారు. నాఖా చౌరస్తా, తెలంగాణ చౌక్ వద్ద ముస్లిం మత పెద్దలను పూలమాలలతో సత్కరించి మిలాద్ ఉన్ నబీ శుభాకాంక్షలు తెలిపారు. ఊరేగింపు ప్రశాంతంగా నిర్వహించేందుకు సహకరించిన మత పెద్దలు, ప్రజలకు సీపీ ధన్యవాదాలు తెలిపారు. కరీంనగర్ నగరం శాంతి భద్రతలు, పరమత సహనం, సోదరభావానికి ప్రతీకగా నిలుస్తోందని సీపీ గౌస్ ఆలం పేర్కొన్నారు. నగరంలోని గంగా--జమునా తెహజీబ్‌కు మిలాద్ ఉన్ నబీ వేడుకలు నిదర్శనమన్నారు. ఊరేగింపు మార్గంలో ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తుగా ట్రాఫిక్ మళ్లింపులు చేపట్టినట్లు తెలిపారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పోలీసులు ప్రత్యేక చర్యలు తీసుకున్నారని సీపీ వివరించారు.

## యువత భవిష్యత్తుకు భూక్య జంపన్న భరోసా

### శంకరాజుపల్లిలో ఉచిత కంప్యూటర్ శిక్షణకు శ్రీకారం



**ములుగు, ఆగస్టు 26 (తెలంగాణ వాణి):**
గ్రామీణ ప్రాంత యువతకు సాంకేతిక నైపుణ్యాలు అందించి ఉపాధి అవకాశాలను మెరుగుపరచాలనే లక్ష్యంతో ఏటూరునాగారం మండలం శంకరాజుపల్లిలో ఉచిత కంప్యూటర్ శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. బీఆర్ఎస్ ములుగు నియోజకవర్గ జిల్లా నాయకుడు భూక్య జంపన్న సూచన మేరకు ఈ కార్యక్రమం చేపట్టారు. మూడు నెలల పాటు నిర్వహించే శిక్షణలో కంప్యూటర్ ప్రాథమిక అంశాలు, టైపింగ్, ఎంఎస్ ఆఫీస్, ఇంటర్నెట్ వినియోగం, ఆన్‌లైన్ దరఖాస్తులు, డిజిటల్ సేవలపై శిక్షణ అందిస్తున్నారు. జాడి మౌనిక ఆధ్వర్యంలో కొనసాగుతున్న ఈ కార్యక్రమాన్ని గ్రామీణ యువత సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు సూచించారు. యువతకు సాంకేతిక విద్య అందించేందుకు భూక్య జంపన్న చేస్తున్న కృషిపై స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

## గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతాం

**ఎమ్మెల్యే రాగమయి దయానంద్ సహకారంతో అభివృద్ధి చేస్తాం: సర్పంచ్ శ్రీనివాసరావు**



**తల్లాడ, ఆగస్టు 26 (తెలంగాణ వాణి):**
సత్తుపల్లి ఎమ్మెల్యే మట్ట రాగమయి దయానంద్ సహకారంతో రంగం బంజర గ్రామపంచాయతీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ఆదర్శ పంచాయతీగా తీర్చిదిద్దుతామని ఏకగ్రీవ సర్పంచ్ దేవరపల్లి శ్రీనివాసరావు తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ గ్రామంలో మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యం ఇస్తున్నామని, తాగునీటి సమస్య పరిష్కారం, పారిశుద్ధ్య నిర్వహణ, దోమల నివారణ, పర్యావరణ పరిరక్షణకు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యే పిలుపు మేరకు పంచాయతీలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టామని పేర్కొన్నారు. గ్రామాభివృద్ధికి ప్రజలు, అధికారులు సహకరించాలని సర్పంచ్ కోరారు. కార్యక్రమంలో పంచాయతీ పాలకవర్గ సభ్యులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రశాంత వాతావరణంలో గణేష్ ఉత్సవాలు నిర్వహించాలి

### నిమజ్జనం ప్రాంతాల్లో పటిష్ఠ భద్రతా ఏర్పాట్లు చేయాలి: కలెక్టర్ దివాకర్ టీఎస్



**ఖమ్మం రూరల్, ఆగస్టు 26 (తెలంగాణ వాణి):**
గణేష్ నవరాత్రి ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పటిష్ఠ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర్ టీఎస్ సూచించారు. బుధవారం ఖమ్మం రూరల్ మండలం తీర్థాల వద్ద ఆకేరు నది పరిసరాలతో పాటు ఖమ్మం నగరంలోని కాల్వొడ్డు మున్నేరు, ప్రకాశ్‌నగర్ వద్ద గణేష్ నిమజ్జన ప్రాంతాలను ఆయన పరిశీలించారు. నిమజ్జనం సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా రహదారులు, ట్రాఫిక్, లైటింగ్, బ్యారికేడ్లు, తాగునీరు, మొబైల్ టాయిలెట్లు తదితర సౌకర్యాలు



కల్పించాలని అధికారులను ఆదేశించారు. విగ్రహాల తరలింపు, నిమజ్జనం సమయంలో విద్యుత్ ప్రమాదాలు జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. నిమజ్జనం పాయింట్ల వద్ద గజ ఈతగాళ్లు, ఎస్‌డీఆర్ఎఫ్ బృందాలను అందుబాటులో ఉంచడంతో పాటు నీటి లోతు, ప్రవాహ పరిస్థితులను నిరంతరం పర్యవేక్షించాలని అన్నారు. ట్రాఫిక్ రద్దీ నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని, ప్రజలు, ఉత్సవ కమిటీలు పోలీసు, రెవెన్యూ, మున్సిపల్, ఇరిగేషన్, విద్యుత్ శాఖలతో సమన్వయం చేసుకుని ఉత్సవాలను ప్రశాంతంగా నిర్వహించాలని కలెక్టర్ కోరారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ రామాంజనేయులు, ఇరిగేషన్ సీఈ వసంతి, ఎస్ఈ ఎం.వెంకటేశ్వర్లు, ఏసీపీలు రమణమూర్తి, తిరుపతిరెడ్డి, మున్సిపల్ కమిషనర్ ఏ.శ్రీనివాస్‌రెడ్డి, తహసీల్దార్ జయచందర్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ వైద్యులపై టీజీఎంసీ దాడులు ఆపాలి

**ఆర్ఎంపీలు పరిధికి మించి వైద్యం చేయొద్దు: పిట్టల నాగేశ్వరరావు**



**కారేపల్లి, ఆగస్టు 26 (తెలంగాణ వాణి):**
మారుమూల గ్రామీణ ప్రాంతాల్లో ప్రాథమిక వైద్య సేవలు అందిస్తున్న ఆర్ఎంపీలపై తెలంగాణ మెడికల్ కౌన్సిల్ (టీజీఎంసీ) దాడులను వెంటనే నిలిపివేయాలని గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షుడు పిట్టల నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. బుధవారం సింగరేణి మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామీణ వైద్యులను అనవసరంగా బదనాం చేయడం బాధాకరమన్నారు. గతంలో ప్రభుత్వం గ్రామీణ వైద్యులకు శిక్షణ ఇచ్చి ధ్రువీకరణ సర్టిఫికెట్లు అందించే ప్రక్రియ చేపట్టిందని, అనంతరం అది నిలిచిపోయిందని తెలిపారు. ప్రస్తుత ప్రభుత్వం ఈ ప్రక్రియను కొనసాగించి గ్రామీణ వైద్యుల సేవలకు చట్టబద్ధత కల్పించాలని కోరారు. టీజీఎంసీ చర్యలతో ఆర్ఎంపీలు భయాందోళనకు గురవుతున్నారని, ప్రభుత్వం వెంటనే స్పందించాలని ఆయన కోరారు. అదే సమయంలో ఆర్ఎంపీలు తమ పరిధిని దాటి వైద్యం చేయకుండా కేవలం ప్రాథమిక వైద్య సేవలకే పరిమితం కావాలని సూచించారు. ఈ సమావేశంలో గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి అనంతారపు వెంకటాచారి, ఉపాధ్యక్షుడు నారపోగు సుదర్శన్, జిల్లా కౌన్సిల్ సభ్యులు దాసరి శ్రీనివాసరావు, దుస్సా మనోహర్, సింగరేణి మండల అధ్యక్ష, కార్యదర్శులు మండెపూడి వీరయ్య చౌదరి, కార్యదర్శి ఆకారపు రఘు, ఐ.వెంకటేశ్వర్లు,సున్నం రామారావు, బ్రహ్మం, సైదులు దేవరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## కీలక ఖనిజాల వైపు సింగరేణి అడుగులు

**నైనీ స్ఫూర్తితో దేవదుర్గ బ్లాక్‌పై ప్రత్యేక దృష్టి: డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క**



**కొత్తగూడెం, ఆగస్టు 26 (తెలంగాణ వాణి):**
సింగరేణి సంస్థ ఇక బొగ్గు తవ్వకాలకే పరిమితం కాకుండా కీలక, వ్యూహాత్మక ఖనిజాల అన్వేషణ, మైనింగ్ రంగాల్లోకి విస్తరించాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సూచించారు. బుధవారం మహాత్మా జ్యోతిరావు పూలే ప్రజాభవన్‌లో సింగరేణి నూతన ప్రాజెక్టులు, భవిష్యత్ విస్తరణ ప్రణాళికలపై ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. కర్ణాటకలో సింగరేణి దక్కించుకున్న దేవదుర్గ బంగారం, రాగి ఖనిజ బ్లాక్‌లో అన్వేషణ పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. క్షేత్రస్థాయి పరిస్థితులను పరిశీలించేందుకు గురువారం అధికారులతో కలిసి దేవదుర్గ బ్లాక్‌ను సందర్శించనున్నట్లు తెలిపారు. అన్వేషణకు అవసరమైన అనుమతులు, మౌలిక సదుపాయాల విషయంలో కర్ణాటక ప్రభుత్వ సహకారం తీసుకోవాలని సూచించారు. దేశీయ, అంతర్జాతీయ స్థాయిలో జరిగే బొగ్గు, కీలక ఖనిజాల వేలాల్లో సింగరేణి చురుకుగా పాల్గొనాలని భట్టి విక్రమార్క అన్నారు. కాపర్, గ్రాఫైట్, లిథియం, కోబాల్ట్, వనాడియం, టైటానియం వంటి కీలక ఖనిజాల అవకాశాలను అందిపుచ్చుకోవాలని సూచించారు. అంతర్జాతీయ ఖనిజ అవకాశాలపై అధ్యయనం చేసేందుకు దక్షిణాఫ్రికా, బ్రెజిల్, ఆస్ట్రేలియా, చిలీ తదితర దేశాల్లో పరిశీలనలు చేపట్టాలని పేర్కొన్నారు. అదే సమయంలో విద్యుత్ అవసరాలకు అనుగుణంగా బొగ్గు ఉత్పత్తిని పెంచేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. సింగరేణిని భవిష్యత్‌లో దేశంలోనే అగ్రగామి మైనింగ్ సంస్థగా తీర్చిదిద్దేందుకు పటిష్ఠ కార్యాచరణతో ముందుకు సాగాలని సూచించారు. సమావేశంలో సింగరేణి సీఎండీ డాక్టర్ బుద్ధప్రకాశ్ జ్యోతి, డైరెక్టర్లు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## సింగరేణి కొత్తగూడెం జీఎం కార్యాలయంలో స్ట్రక్చర్ కమిటీ భేటీ

### కార్మికుల సమస్యలపై ఐఎన్‌టీయూసీ నేతల వినతి.. సానుకూలంగా స్పందించిన జీఎం



**కొత్తగూడెం, ఆగస్టు 26 (తెలంగాణ వాణి):**
కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలో జీఎం సీహెచ్.వెంకటరమణ అధ్యక్షతన బుధవారం స్ట్రక్చర్ కమిటీ సమావేశం జరిగింది. సమావేశంలో ఐఎన్‌టీయూసీ వైస్ ప్రెసిడెంట్ ఎం.డి.రజాక్, కమిటీ సభ్యులు పాల్గొని ఏరియాలోని కార్మికుల సమస్యలపై చర్చించారు.గతంలో ప్రస్తావించిన కొన్ని సమస్యలు పరిష్కారమయ్యాయని, మిగిలిన వాటిని త్వరగా పరిష్కరించాలని నాయకులు కోరారు. జీఎం కార్యాలయంలో ఫీడర్ క్యాంటీన్ ఏర్పాటు, రామవరం డిస్పెన్సరీ చుట్టూ కోతుల బెడద నివారణకు మెష్ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఆర్‌సీహెచ్‌పీతో పాటు ఏరియాలోని ఉద్యోగులకు ప్రమోషన్లు త్వరగా కల్పించాలని, ఎస్అండ్‌పీసీ, సివిల్, ఏరియా వర్క్‌షాప్ ఉద్యోగులకు ఎన్-1 తొలగించి అన్ని ప్లే డేలు ఇవ్వాలని కోరారు. రుద్రంపూర్ డిస్పెన్సరీలో రెండో షిఫ్ట్‌లో నర్సును, రెండో, నైట్ షిఫ్టుల్లో సెక్యూరిటీ గార్డులను నియమించాలని, పీవీకే-5 షాఫ్ట్‌లో బ్యాక్ షిఫ్టుల్లో మెకానికల్ ఫోర్‌మెన్‌లను ఏర్పాటు చేయాలని కోరారు. రామవరం-2 ఇంక్లైన్ ఫిల్టర్ బెడ్ నాలుగో ఛాంబర్ లీకేజీని అరికట్టాలని విజ్ఞప్తి చేశారు. ఏరియా వర్క్‌షాప్‌లో హెవీ వర్క్ జరుగుతున్నందున ఉత్తమ ఉద్యోగి అవార్డును వర్క్‌షాప్‌కు కూడా ఇవ్వాలని, రెస్క్యూ స్టేషన్‌లో బ్రిగేడియర్లకు రెస్ట్ రూమ్, మహిళలు, పురుషులకు మరుగుదొడ్ల సౌకర్యం కల్పించాలని కోరారు. రామవరం కమ్యూనిటీ హాల్, సీఈఆర్ క్లబ్, రెస్క్యూ స్టేషన్, గౌతమ్‌పూర్ కాలనీ జిమ్‌లలో పరికరాలు, రూఫ్ రిపేర్లు, ఇతర మౌలిక సదుపాయాలు కల్పించాలని తెలిపారు. గౌతమ్‌పూర్, రామవరం గణేష్ చమన్ సబ్‌స్టేషన్లలో నీటి సీపేజ్ కారణంగా రూఫ్ సీలింగ్ దెబ్బతిని పెచ్చులు ఊడిపడుతున్నాయని, వెంటనే మరమ్మతులు చేపట్టాలని నాయకులు కోరారు. కార్మిక నాయకులు ప్రస్తావించిన సమస్యలపై జీఎం వెంకటరమణ సానుకూలంగా స్పందించారు. సంబంధిత ఉన్నతాధికారులతో మాట్లాడి సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. సమావేశంలో అధికారులు, కార్మిక నాయకులు పాల్గొన్నారు.

## అన్ని కులాల వారు తమ సాంప్రదాయాలను కాపాడుకోవాలి

అన్ని కులాల వారు వారి పురాతన కాలమైన సాంప్రదాయాలను కాపాడుకోవాలని, రానున్న తరం వారికి వాటిపై అవగాహన కల్పించాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ (సీతక్క) అన్నారు. బుధవారం మల్లంపల్లి మండలం రామచంద్రపూర్ గ్రామంలో బంజారా కులస్తులు కన్నుల పండుగ నిర్వహిస్తున్న తీజ్ పండుగ వేడుకలలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ.. బంజారా సంస్కృతి, సంప్రదాయాలకు తీజ్ పండుగ ప్రత్యేకమైన గుర్తింపును కలిగి ఉందని, తరతరాలుగా వస్తున్న ఆచారాలు, సాంస్కృతిక విలువలను కాపాడుకోవాల్సిన అవసరం ఉందని సూచించారు. బంజారా కులస్తులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని, బంజారా సమాజ సంక్షేమం, అభివృద్ధికి ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని అన్నారు. మంత్రి వెంట జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్, పిఎసిఎస్ చైర్మన్ బొక్కా సత్తి రెడ్డి, కులస్తులు పాల్గొన్నారు.



## సింగరేణి విద్యార్థులకు స్పోకెన్ ఇంగ్లీష్, జేఈఈ--నీట్ శిక్షణ

**అధ్యాపకులు, విద్యాసంస్థల నుంచి దరఖాస్తులకు ఆహ్వానం**

**కొత్తగూడెం, ఆగస్టు 26 (తెలంగాణ వాణి):**
సింగరేణి పాఠశాలలు, కొత్తగూడెం సింగరేణి కాలరీస్ మహిళా జూనియర్ కళాశాల విద్యార్థుల విద్యా నైపుణ్యాలను మెరుగుపరిచేందుకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు సింగరేణి ఎడ్యుకేషనల్ సొసైటీ జనరల్ మేనేజర్ (పర్సనల్)/సెక్రటరీ జి.రాజేంద్రప్రసాద్ తెలిపారు. సింగరేణి పాఠశాలల్లో విద్యార్థులకు ఇంగ్లిష్ చదవడం, రాయడం, మాట్లాడటంలో నైపుణ్యాల కోసం స్పోకెన్ ఇంగ్లిష్ శిక్షణ, మహిళా జూనియర్ కళాశాల విద్యార్థినులకు జేఈఈ, నీట్ ప్రవేశ పరీక్షలకు ప్రత్యేక కోచింగ్ అందించనున్నట్లు పేర్కొన్నారు. అర్హత, అనుభవం కలిగిన అధ్యాపకులు, విద్యాసంస్థలు తమ పూర్తి వివరాలు, ధ్రువీకరణ పత్రాలతో కూడిన దరఖాస్తులను సెప్టెంబర్ 3, 2026లోపు కొత్తగూడెంలోని సింగరేణి ఎడ్యుకేషనల్ సొసైటీ కార్యాలయంలో సమర్పించాలని కోరారు. వివరాలకు 08744-248843 నంబర్‌ను సంప్రదించాలని సూచించారు.

## పోలీస్ ఉద్యోగార్థులకు వి.ఐ.పి. పోలీస్ అకాడమీ శిక్షణ




**ఖమ్మం, ఆగస్టు 26 (తెలంగాణ వాణి):**
పోలీస్ ఉద్యోగాల కోసం సిద్ధమవుతున్న ఇంటర్మీడియట్, డిగ్రీ, పీజీ విద్యార్థులకు తక్కువ ఫీజుతో నాణ్యమైన శిక్షణ అందిస్తున్నట్లు వి.ఐ.పి. పోలీస్ అకాడమీ చైర్మన్, డైరెక్టర్ పి.వి.అశోక్‌కుమార్ తెలిపారు. ఖమ్మం జిల్లాలో పోలీస్ ఉద్యోగి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అకాడమీగా అభ్యర్థులకు ఆధునిక శిక్షణ, విశాలమైన గ్రౌండ్‌లో ఫిజికల్ ట్రైనింగ్, నాణ్యమైన బోధన, మాక్ టెస్టులు, ప్రత్యేక మార్గదర్శకాలు అందిస్తున్నట్లు పేర్కొన్నారు. తల్లిదండ్రులు లేని విద్యార్థులకు ఉచిత కోచింగ్, సింగిల్ పేరెంట్ ఉన్నవారికి 50 శాతం ఫీజు రాయితీ కల్పిస్తున్నట్లు తెలిపారు.పోలీస్ ఉద్యోగమే లక్ష్యంగా ఉన్న అభ్యర్థులను విజయపథంలో నడిపించడమే అకాడమీ లక్ష్యమని అశోక్‌కుమార్ పేర్కొన్నారు.

## సులానగర్ పీహెచ్‌సీ స్థలంలో ఆలయ నిర్మాణానికి అనుమతి ఇవ్వొద్దు



**టేకులపల్లి, ఆగస్టు 26 (తెలంగాణ వాణి)**
: ముత్యాలంపాడు క్రాస్‌రోడ్డులోని సులానగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పీహెచ్‌సీ)కి కేటాయించిన ప్రభుత్వ స్థలంలో ఆంజనేయస్వామి ఆలయ నిర్మాణానికి అనుమతి ఇవ్వవద్దని కోరుతూ గ్రామానికి చెందిన కాలే ప్రసాదరావు టేకులపల్లి తహశీల్దార్‌కు వినతిపత్రం సమర్పించారు. పీహెచ్‌సీకి కేటాయించిన సుమారు రెండు కుంటల ప్రభుత్వ భూమిని ఆలయ నిర్మాణానికి వినియోగిస్తే భవిష్యత్తులో ఆసుపత్రి విస్తరణ, అదనపు వైద్య సదుపాయాలు, మౌలిక వసతుల కల్పనకు ఇబ్బందులు ఏర్పడే అవకాశం ఉందని తెలిపారు. ప్రభుత్వ వైద్య సంస్థకు కేటాయించిన స్థలాన్ని పూర్తిగా ప్రజా వైద్య అవసరాలకే వినియోగించేలా పరిరక్షించాలని కోరారు.ఆలయ నిర్మాణానికి సంబంధించిన దరఖాస్తును నిబంధనల ప్రకారం పరిశీలించి అనుమతి నిరాకరించాలని, ప్రజల ఆరోగ్య ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని అధికారులు నిర్ణయం తీసుకోవాలని ప్రసాదరావు విజ్ఞప్తి చేశారు.

## కోయగూడెం ఓసీ-3ను సింగరేణికి కేటాయించడంపై కిషన్‌రెడ్డి సానుకూలం

**బీఎంఎస్ విజ్ఞప్తిపై స్పందించిన కేంద్ర మంత్రి**





**కొత్తగూడెం, ఆగస్టు 26 (తెలంగాణ వాణి):**
కోయగూడెం ఓసీ-3 బొగ్గు బ్లాకును సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్‌కు కేటాయించాలని సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ (ఏబీకేఎంఎస్--బీఎంఎస్) చేసిన విజ్ఞప్తిపై కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి.కిషన్‌రెడ్డి సానుకూలంగా స్పందించారని సంఘం తెలిపింది. ఈ నెల 9న కేంద్ర మంత్రిని కలిసిన బీఎంఎస్ నాయకులు వినతిపత్రం సమర్పించారు. గతంలో కోయ గూడెం ఓసీ-3 బ్లాకును ప్రైవేట్ సంస్థకు కేటాయించి నప్పటికీ ఇప్పటివరకు బొగ్గు ఉత్పత్తి ప్రారంభం కాలేదని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. కేటాయింపును సమీక్షించి చట్ట పరమైన విధానాల ద్వారా బ్లాకును సింగరేణికి కేటా యించాలని కోరారు. సింగరేణి ప్రయోజనాలు, కార్మికుల ఉద్యోగ భద్రత, ఇల్లెందు ప్రాంత అభివృద్ధి, బొగ్గు ఉత్పత్తి పెంపు అంశాలను దృష్టిలో ఉంచుకుని ఈ విషయంలో అన్ని విధాలా ప్రయత్నిస్తామని మంత్రి హామీ ఇచ్చినట్లు బీఎంఎస్ పేర్కొంది. దీనిపై సంఘం కార్యదర్శి పి.మాధవ్ నాయక్ హర్షం వ్యక్తం చేస్తూ కిషన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.



## నాచారం శ్రీ అద్భుత వెంకటేశ్వర స్వామి దేవాలయ అభివృద్ధికి కృషి చేస్తా : మంత్రి తుమ్మల

ఏన్కూర్ : తెలంగాణ రాష్ట్ర ప్రజా పాలన ప్రభుత్వంలో దేవాలయాల అభివృద్ధి కోసం ఎంతో కృషి చేస్తామని, నాచారం శ్రీ అద్భుత వెంకటేశ్వర స్వామి దేవాలయానికి నాలుగు లైన్ల రోడ్డు నిర్మాణం కోసం సుమారు రూ.42 కోట్ల నిధులు మంజూరు చేయించారని, పనులు కూడా వేగవంతంగా జరుగుతున్నాయని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. ఏన్కూర్ మండలం నాచారం శ్రీ అద్భుత వెంకటేశ్వర స్వామి దేవాలయంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు పూర్ణకుంభంతో స్వాగతం పలికి, ఆలయ అర్చకులు ఘనంగా పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయ విశిష్టత గురించి ఆయన అడిగి తెలుసుకున్నారు.

రాష్ట్రంలోనే ప్రసిద్ధిగాంచిన దేవాలయాల్లో నాచారం శ్రీ అద్భుత వెంకటేశ్వర స్వామి దేవాలయం చాలా అద్భుతమైనదని, కోరిన కోర్కెలు తీర్చే దేవుడిగా ప్రసిద్ధిగాంచిన నాచారం శ్రీ అద్భుత వెంకటేశ్వర స్వామి దేవాలయ అభివృద్ధికి తన శాయశక్తులా కృషి చేస్తానని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. పూజల అనంతరం ఆలయ అర్చకులు మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఆయన వెంట రాష్ట్ర గిడ్డంగుల కార్పొరేషన్ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, సూడా చైర్మన్ పువ్వాళ్ల దుర్గాప్రసాద్, జిల్లా కాంగ్రెస్ నాయకులు గుత్తా వెంకటేశ్వరరావు, దేవాదాయ శాఖ ఇన్‌స్పెక్టర్ సమత, ఆలయ ఈవో ఉడతనేని రామారావు, మండల కాంగ్రెస్ నాయకులు స్వర్ణ నరేందర్, ధర్మారావు, పంతగాని నరేష్, శోభానాయక్ తదితరులు ఉన్నారు. ఏన్కూర్ ఎస్సై సంధ్య ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేశారు.

## మావోయిస్టు పార్టీకి మరో ఎదురుదెబ్బ.. హిడ్మా గన్‌మెన్ ముచ్చిక మంగి సరెండర్



మావోయిస్టు పార్టీకి భారీ ఎదురుదెబ్బ తగిలింది. గెరిల్లా యుద్ధ నిపుణుడు, మావోయిస్టు పార్టీ టాప్ లీడర్ మడావి హిడ్మా (మీఝఝజఱ ఎఱసమీ)కు అత్యంత కీలకమైన పర్సనల్ గన్‌మెన్‌గా వ్యవహరించిన ముచ్చిక మంగి (వీబవెష్ట్రఱసమీ మీఱఅస్త్రఱ) ఇవాళ పోలీసుల ఎదుట లొంగిపోయారు. ఆమెతో పాటు మరో ఇద్దరు దళ సభ్యులు లక్ష్మయ్య, ఎంకా కూడా ఆయుధాలు వీడి జనజీవన స్రవంతిలో కలిశారు. మావోయిస్టు దళాల్లో కీలక పాత్ర పోషించిన ముచ్చిక మంగి చాలాకాలంగా హిడ్మాకు అత్యంత నమ్మకమైన రక్షకురాలిగా వ్యవహరించారు. పీఎల్‌జీఏ (ూూ+ూూ) సభ్యుడిగా చురుగ్గా పనిచేసిన మంగి, భద్రతా బలగాలతో జరిగిన మొత్తం ఏడు భారీ ఎన్‌కౌంటర్లలో నేరుగా పాల్గొన్నారు. విప్లవ భావజాలంతో అనేక చర్యల్లో భాగమైన ఆమె, మారుతున్న పరిస్థితులు, భద్రతా దళాల నిరంతర నిఘా నేపథ్యంలో లొంగిపోవాలని నిర్ణయించుకున్నారు.

ఈ మేరకు ఇవాళ పోలవరం జిల్లా ఓఎస్డీ (ూూణ) పంకజ్ కుమార్ మీనా ఎదుట ముచ్చిక మంగి తన సహచరులు లక్ష్మయ్య, ఎంకాలతో కలసి అధికారికంగా సరెండర్ అయ్యారు. ఆయుధాలు వీడి శాంతియుత జీవితాన్ని గడిపేందుకు ముందుకు వచ్చిన వీరికి ప్రభుత్వం నుంచి లభించే పరిహారం, పునరావాస పథకాలు వర్తింపజేస్తామని పోలీసులు తెలిపారు. హిడ్మాకు అత్యంత సన్నిహితుడైన మంగి లొంగిపోవడంతో ఏజెన్సీ ప్రాంతాల్లో మావోయిస్టు కేడర్ బలహీనపడిందని భద్రతా దళాలు భావిస్తున్నాయి. పోలీసులు చేపడుతున్న ముమ్మర గాలింపు చర్యలు, ప్రభుత్వం అందిస్తున్న పునరావాస అవకాశాల వల్ల పలువురు దళ సభ్యులు ఒక్కొక్కరుగా బయటకు వచ్చి సరెండర్ అవుతున్నారు.

## ఇంటి ఆడబిడ్డగా వధువు మెడలో తాళి కట్టిన కల్వకుంట్ల కవిత



సాధారణంగా రాజకీయ నాయకులు సభలు, సమావేశాల ద్వారా ఇతర కార్యక్రమాల ద్వారా ప్రజలకు దగ్గరవుతుంటారు. కానీ కొన్ని సందర్భాల్లో వ్యక్తిగత అనుబంధాలకు ప్రాధాన్యమిస్తూ కుటుంబ సభ్యులుగా మారి ఆత్మీయతను చాటుకుంటారు. అలాంటి ఘటనే తెలంగాణ రాజకీయాల్లో చోటు చేసుకుంది. తమ పార్టీ నాయకుడి కోరిక మేరకు తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ముదిరాజ్ కుటుంబానికి చెందిన ఇంటి ఆడబిడ్డగా మారి వధువు మెడలో తాళి కట్టిన వివాహాన్ని దగ్గరుండి జరిపించారు. ఈ వేడుకకు ఈసీఐఎల్ కీసర క్రాస్ రోడ్డులో ఆరాధ్య కన్వేషన్ వేదికగా నిలిచింది. యాదాద్రి భువనగిరి జిల్లా గూడూరు గ్రామానికి చెందిన బాషబోయిన బాలప్రసాద్ తెలంగాణ రక్షణ సేన నాయకుడు. తెలంగాణ జాగృతిలోనూ క్రియాశీలంగా పని చేశాడు. బాలప్రసాద్?కు సీతాఫల్ మండికి చెందిన శివానితో వివాహం నిశ్చయం అయింది. బుధవారం ఉదయం బాలప్రసాద్ – శివాని వివాహ ముహూర్తం కాగా తనకు అక్కాచెల్లెళ్లు లేకపోవడంతో బాలప్రసాద్ కోరిక మేరకు వారి ఇంటి ఆడబిడ్డగా కవిత వ్యవహరించారు.

# ఏజెన్సీ గ్రామాలపై పునఃసమీక్ష జరగాలి



భారతదేశం వైవిధ్యభరితమైన సంస్కృతి, సంప్రదాయాలు మరియు వర్గాలతో కూడిన గొప్ప దేశం. ఈ దేశంలో నివసించే గిరిజనులు తమ ప్రత్యేక జీవన విధానం, సంస్కృతి, సంప్రదాయాలు మరియు సంప్రదాయ జ్ఞానంతో ప్రత్యేక గుర్తింపును కలిగి ఉన్నారు. చరిత్రలో చాలా కాలం పాటు గిరిజన సమాజం ప్రధాన అభివృద్ధి ధార నుండి దూరంగా ఉండిపోయింది. విద్య, ఆరోగ్యం, ఉపాధి మరియు మౌలిక సదుపాయాల వంటి ప్రాథమిక అవకాశాలు వారికి సరైన స్థాయిలో అందలేదు. ఈ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని భారత ప్రభుత్వం గిరిజనుల సంక్షేమం కోసం అనేక ప్రత్యేక చర్యలు చేపట్టింది. అందులో ముఖ్యంగా గిరిజనుల అధిక జనాభా ఉన్న ప్రాంతాలను ఏజెన్సీ ప్రాంతాలుగా ప్రకటించడం ఒక ముఖ్యమైన చర్య. ఈ ప్రాంతాల్లో గిరిజనుల హక్కులను రక్షించేందుకు మరియు వారి అభివృద్ధిని వేగవంతం చేయడానికి ప్రత్యేక చట్టాలు, నియమాలు అమలు చేయబడుతున్నాయి. ముఖ్యంగా 1/70 భూ చట్టం ద్వారా గిరిజనుల భూమిని గిరిజనేతరులకు అమ్మడం లేదా బదిలీ చేయడం నిషేధం. అలాగే ూజుూూ--1996 చట్టం ప్రకారం గ్రామ సభకు ప్రత్యేక అధికారాలు,భూమి వినియోగం, అడవి వనరులపై ప్రత్యేక అధికారాలు ఉంటాయి. ఈ చట్టాల ప్రధాన లక్ష్యం గిరిజనుల భూమి, సంస్కృతి మరియు జీవన విధానాన్ని కాపాడటం.

ఏజెన్సీ ప్రాంతాల ఏర్పాటు వెనుక ఉన్న ప్రధాన ఉద్దేశ్యం గిరిజన సమాజాన్ని రక్షించడం మరియు వారికి సమాన అవకాశాలు కల్పించడం. ఈ ప్రాంతాల్లో గిరిజనుల భూమి హక్కులను కాపాడటానికి ప్రత్యేక చట్టాలు అమలు చేయబడుతున్నాయి. అడవులపై హక్కులు, భూముల పరిరక్షణ, విద్యా సౌకర్యాలు, ఆరోగ్య సేవలు మరియు ప్రభుత్వ పథకాల ద్వారా అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేయడం జరుగుతుంది. గిరిజనుల భూములు ఇతరులు ఆక్రమించకుండా ఉండేందుకు భూమి కొనుగోలు మరియు విక్రయాలపై కఠినమైన నియమాలు అమలు చేస్తారు. ఈ చర్యల ద్వారా గిరిజనుల ఆర్థిక మరియు సామాజిక భద్రతను కాపాడటం ప్రభుత్వ ప్రధాన లక్ష్యంగా ఉంది.

అయితే కొన్ని ప్రాంతాల్లో షెడ్యూల్డ్ తెగలు లేకపోయినా కూడా ఆ గ్రామాలు ఇప్పటికీ ఏజెన్సీ గ్రామాలుగా కొనసాగుతున్నాయి. ఇది సరైన అధ్యయనం లేకుండా గత పాలకులు తీసుకున్న అనాలోచిత నిర్ణయాల ఫలితంగా గిరిజనులు లేని మరియు అతి తక్కువ మంది గిరిజనులు ఉన్న కొన్ని గ్రామాలు కూడా ఏజెన్సీ ప్రాంతాల జాబితాలో చేర్చబడ్డాయి. అయితే చట్టపరమైన మార్పులు జరగకపోవడం వల్ల ఇప్పటికీ ఆ గ్రామాలు ఏజెన్సీ గ్రామాలుగానే కొనసాగుతున్నాయి.

ఈ పరిస్థితి వల్ల అక్కడ నివసిస్తున్న గిరిజనేతర ప్రజలు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా భూమి హక్కులు, ప్రభుత్వ పథకాల లబ్ధి మరియు పరిపాలనలో భాగస్వామ్యం వంటి అంశాల్లో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఏజెన్సీ ప్రాంతాల్లో అమలులో ఉన్న చట్టాల ప్రకారం గిరిజనేతరులు భూమి కొనుగోలు చేయడం లేదా విక్రయించడం చాలా కష్టతరమైన విషయం. కొన్ని సందర్భాల్లో పూర్తిగా నిషేధం కూడా ఉంటుంది. దీని వల్ల గిరిజనేతర రైతులు తమ భూములను అమ్ముకోవడం లేదా కొత్త భూములు కొనుగోలు చేయడం కష్టమవుతోంది. అవసరాల సమయంలో భూమిని విక్రయించాల్సిన పరిస్థితి వచ్చినప్పటికీ చట్టపరమైన పరిమితుల కారణంగా అది సాధ్యం కాక ఇబ్బందులు పడుతున్నారు. భూమి పై స్పష్టమైన యాజమాన్యాలు హక్కులు లేకపోవడంతో. బ్యాంకులు సైతం రుణాలు ఇచ్చేందుకు నిరకరిస్తున్నాయి, **ఈ పరిస్థితి వారి ఆర్థిక స్థితిపై ప్రతికూల ప్రభావం చూపుతోంది.**

ఇక అభివృద్ధి కార్యక్రమాల విషయానికి వస్తే కూడా ఏజెన్సీ ప్రాంతాల్లో కొన్ని ప్రత్యేక విధానాలు అమలులో ఉంటాయి. ఈ కారణంగా సాధారణ గ్రామాల కంటే అభివృద్ధి కార్యక్రమాలు అమలు కావడంలో కొంత ఆలస్యం జరుగుతుంది. రహదారులు, మౌలిక సదుపాయాలు, పరిశ్రమలు మరియు ఇతర అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడంలో కొన్ని పరిమితులు ఉంటాయి. గిరిజనులు లేని గ్రామాల్లో ఈ పరిమితులు అవసరం లేకపోయినా కూడా చట్టపరంగా అవి అమలులో ఉండటం వల్ల అభివృద్ధి వేగం తగ్గిపోతుంది. దీనివల్ల గ్రామాల సామాజిక మరియు ఆర్థిక పురోగతి నెమ్మదిస్తుంది.

అప్పటి పరిస్థితుల్లో సరైన సమాచారం లేకపోవడం లేదా పూర్తి స్థాయి సర్వేలు జరగకపోవడం వల్ల ఈ సమస్య ఏర్పడింది. కాలక్రమేణా గ్రామాల జనాభా నిర్మాణం మారిపోయింది. ఈ పరిస్థితి గిరిజనేతర ప్రజల్లో అన్యాయం జరుగుతున్నదనే భావనను కలిగిస్తోంది. అందువల్ల గిరిజనులు లేని గ్రామాలను పునఃపరిశీలించడం చాలా అవసరం. ప్రభుత్వం ఒక సమగ్ర సర్వే నిర్వహించి గ్రామాల వాస్తవ పరిస్థితులను అధ్యయనం చేయాలి. గ్రామాల్లో గిరిజన లేదా ఆదివాసీ జనాభా లేకపోతే లేదా చాలా తక్కువగా ఉంటే అలాంటి గ్రామాలను ఏజెన్సీ ప్రాంతాల జాబితా నుండి తొలగించి మైదాన ప్రాంతాలుగా ప్రకటించడం అవసరం.

అలా చేస్తే అక్కడి ప్రజలకు సమాన అవకాశాలు లభిస్తాయి. భూమి కొనుగోలు మరియు విక్రయాల విషయంలో ఉన్న పరిమితులు తొలగిపోతాయి. అభివృద్ధి కార్యక్రమాలు కూడా వేగంగా అమలు కావడానికి అవకాశం ఉంటుంది. అలాగే గ్రామాల్లో పెట్టుబడులు, పరిశ్రమలు మరియు ఇతర మౌలిక సదుపాయాల అభివృద్ధి కూడా సులభతరం అవుతుంది. దీనివల్ల గ్రామాల ఆర్థిక పరిస్థితి మెరుగుపడటంతో పాటు ప్రజల జీవన ప్రమాణాలు కూడా పెరుగుతాయి.

అయితే ఈ ప్రక్రియలో గిరిజనుల హక్కులు ఎట్టి పరిస్థితుల్లోనూ దెబ్బతినకూడదు. షెడ్యూల్డ్ తెగలు అధికంగా ఉన్న ప్రాంతాల్లో మాత్రం ఏజెన్సీ చట్టాలు కొనసాగించాలి. ఎందుకంటే ఆ చట్టాలు గిరిజనుల భూమి హక్కులను రక్షించడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయి. గిరిజన సమాజం అభివృద్ధి కోసం ప్రత్యేక రక్షణలు చాలా అవసరం. కాబట్టి గిరిజనులు అధికంగా ఉన్న ప్రాంతాల్లో ఆ రక్షణలు కొనసాగించాలి. కానీ గిరిజనులు లేని గ్రామాల్లో అదే విధమైన నియమాలు కొనసాగించడం అవసరం లేదని మెజారిటీ ప్రజలు భావిస్తున్నారు.ఈ పరిస్థితి సమాజంలో అసమానతను పెంచే ప్రమాదం కూడా ఉంది. అందువల్ల ప్రభుత్వం ఈ అంశాన్ని సీరియస్గా పరిగణించి తగిన చర్యలు తీసుకోవాలి. గ్రామాల పరిస్థితులను సమగ్రంగా అధ్యయనం చేసి ప్రజల అభిప్రాయాలను కూడా పరిగణనలోకి తీసుకోవాలి. అవసరమైతే నిపుణుల కమిటీని ఏర్పాటు చేసి గ్రామాల స్థితిగతులను పరిశీలించాలి. ఆ కమిటీ ఇచ్చే నివేదిక ఆధారంగా సరైన నిర్ణయాలు తీసుకుంటే గిరిజనేతరులు ఎదుర్కొంటున్న సమస్యలకు పరిష్కారం లభిస్తుంది.

సమానత్వం మరియు న్యాయం అనే రాజ్యాంగ సూత్రాలు ప్రతి పౌరుడికి సమానంగా వర్తించాలి. ఒక వర్గం అభివృద్ధి కోసం తీసుకునే చర్యలు, మరొక వర్గం హక్కులను దెబ్బతీయకుండా ఉండటం అవసరం. అందువల్ల గిరిజనులు లేని,అతి తక్కువ గిరిజనులు ఉన్న గ్రామాల పరిస్థితిని ప్రభుత్వం సమగ్రంగా పరిశీలించి, అవసరమైన మార్పులు చేయాలి.

సమాజంలో ప్రతి వర్గం అభివృద్ధి చెందేలా, ఎవరికీ అన్యాయం జరగకుండా సమతుల్య విధానాలు అమలు చేయడం ప్రభుత్వాల బాధ్యత. నిజమైన అభివృద్ధి అనేది

ఒక వర్గానికి మాత్రమే కాకుండా, సమాజంలోని ప్రతి పౌరుడి హక్కులు రక్షించబడినప్పుడే నిజమైన అభివృద్ధిగా నిలుస్తుందని బుద్ధిజీవులు అభిప్రాయపడుతున్నారు.

Written By
Manik.Dongre
Social Worker
99515-87876

# కల్పనా చౌదరికి ఆదాబ్ హైదరాబాద్ ఘన సత్కారం

### సేవా కార్యక్రమాలకు గుర్తింపుగా ఆత్మీయ సత్కారం

**హైదరాబాద్, ఆగస్టు 26 (తెలంగాణ వాణి)**

కొల్లి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్పనా చౌదరిని 'ఆదాబ్ హైదరాబాద్' ఆధ్వర్యంలో ఎక్సెలెన్స్ అవార్డు 2026 ప్రధానం చేసి ఘనంగా సత్కరించారు. చిన్నారుల భవిష్యత్తు, మహిళల సాధికారత, వృద్ధుల సంక్షేమం, సమాజ అభివృద్ధి కోసం ఆమె చేస్తున్న సేవలను గుర్తిస్తూ ఈ సత్కారం నిర్వహించారు. అధికార దర్పాలు, హోదాల ప్రాభవాలకు దూరంగా ఉంటూ సమాజ సేవకు ప్రాధాన్యం ఇస్తున్న కల్పనా చౌదరి.. నిరంతరం సామాజిక కార్యక్రమాల్లో పాల్గొంటూ తనదైన సేవా ముద్రను చాటుతున్నారని నిర్వాహకులు పేర్కొన్నారు. ముఖ్యంగా చిన్నారులకు మెరుగైన భవిష్యత్తు అందించడం, మహిళలు స్వయం సాధికారత సాధించేలా ప్రోత్సహించడం, వృద్ధులకు అండగా నిలవడం వంటి కార్యక్రమాల ద్వారా ఆమె సేవా దృక్పథాన్ని చాటుతున్నారని తెలిపారు. సమాజ శ్రేయస్సే ధ్యేయంగా, సేవనే మార్గంగా ఎంచుకుని పనిచేస్తున్న కల్పనా చౌదరి వ్యక్తిత్వం ఎంతో మందికి స్ఫూర్తిదాయకమని నిర్వాహకులు కొనియాడారు. సున్నితమైన మనసుతో పాటు విశాల దృక్పథంతో సామాజిక సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న ఆమె సేవలకు గుర్తింపుగా సత్కారం అందించడం తమకు గర్వకారణమన్నారు. ఆదాబ్ హైదరాబాద్ పత్రిక 15వ వార్షికోత్సవం సందర్భంగా హైదరాబాద్ రవీంద్ర భారతిలో ఏర్పాటు



చేసిన సభలో కల్పనా చౌదరికి ఆత్మీయ స్వాగతం పలికిన నిర్వాహకులు, ఆమెను ఘనంగా సన్మానించారు. సమాజంలో సానుకూల మార్పులకు కృషి చేస్తున్న సేవా సంస్థలు, వ్యక్తులకు ప్రోత్సాహం అందించాల్సిన అవసరం ఉందని వారు పేర్కొన్నారు. కల్పనా చౌదరి సేవా కార్యక్రమాలు మరింత విస్తరించి, మరెందరో నిరుపేదలు, మహిళలు, చిన్నారులు, వృద్ధులకు ప్రయోజనం చేకూరాలని ఈ సందర్భంగా పలువురు ఆకాంక్షించారు.



# బాధితుడిని ఎస్ఐ కొట్టింది వాస్తవమే : డీఎస్పీ బుర్రి శ్రీనివాసులు

నాగర్ కర్నూల్ జిల్లా తిమ్మాజిపేట మండల ఎస్ఐ పై సంచలన ఆరోపణలు వెలువెత్తుతున్నాయి. ఓ యువతి ఫిర్యాదు మేరకు విచారణ పేరుతో వేధింపులకు గురిచేసి తన ముఖం పై మూత్రం పోశారని బాధితుడు ఆరోపిస్తూ నాగర్ కర్నూల్ డీఎస్పీ బుర్రి శ్రీనివాసులకు మంగళవారం రాత్రి ఫిర్యాదు చేశారు. ఈ విషయంపై దిశ దినపత్రికలో 'ఎస్ఐపై సంచలన ఆరోపణలు' అనే శీర్షికతో వార్త ప్రచురితమైంది. దీంతో జిల్లాలో ఈ విషయం హాట్ టాపిక్‌గా మారింది. ఈ ఆరోపణల పై బుధవారం జిల్లా పోలీసు అధికారులు స్పందించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మీడియాతో మాట్లాడుతూ ఆవంచ గ్రామానికి చెందిన ఓ యువతి అదే గ్రామానికి చెందిన ఓ ముస్లిం వ్యక్తితో వెళ్లిపోయిందంటూ బాధితుడు ప్రచారం చేశాడు.ంతో తనకు అవమానం కలిగిందంటూ ఆ యువతి, ఆమె తండ్రి తిమ్మాజీపేట పోలీస్ స్టేషన్‌లో పాలమూరు మహేందర్ అనే వ్యక్తి పై పోలీసులకు ఫిర్యాదు చేశారు. అనంతరం విచారణ కోసం ఎస్ఐ ఓ కానిస్టేబుల్‌ను ఆ ఊరికి పంపించి మహేందర్‌ను పోలీస్ స్టేషన్‌కు తీసుకువచ్చారు. ఆ అమ్మాయికి అన్యాయం జరిగిందని ఎస్ఐ అతన్ని కొట్టిన మాట వాస్తవమే. అయితే అతని పై ఎస్ఐ మూత్ర విసర్జన చేశాడనే ఆరోపణలు నమ్మశక్యంగా లేవు. దాని పై సీఐతో విచారణ జరిపిస్తున్నామని తెలిపారు. విచారణలో మూత్ర విసర్జన చేశాడని తేలితే ఎస్ఐపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# రాకాలో ఐశ్వర్యలక్ష్మి

## నెగెటివ్ షేడ్ అంటూ ప్రచారం



ఐకాన్ స్టార్ అల్లు అర్జున్, స్టార్ డైరెక్టర్ అట్లీ కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న భారీ చిత్రం 'రాకా' పై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. భారీ బడ్జెట్‌తో, అంతర్జాతీయ స్థాయి టెక్నీషియన్స్‌తో రూపొందుతున్న ఈ ప్రాజెక్టుకు సంబంధించిన ప్రతి అప్‌డేట్ అభిమానుల్లో ఆసక్తిని పెంచుతోంది. తాజాగా ఈ సినిమాలో నటి ఐశ్వర్య లక్ష్మి కూడా కీలక పాత్రలో కనిపించనున్నట్లు ప్రచారం జరుగుతోంది. తాజా సమాచారం ప్రకారం, 'రాకా'లో ఐశ్వర్య లక్ష్మి హీరోయిన్‌గా కాకుండా విభిన్నమైన, ప్రాధాన్యత ఉన్న పాత్రలో నటించనున్నట్లు తెలుస్తోంది. ముఖ్యంగా ఆమె పాత్రలో నెగిటివ్ షేడ్స్ ఉంటాయని సినీ వర్గాల్లో ప్రచారం సాగుతోంది. అయితే ఆమె పాత్ర ఎలా ఉంటుంది? అల్లు అర్జున్ పాత్రతో ఆమెకు ఉన్న సంబంధం ఏమిటి? అనే విషయాలపై చిత్రబృందం ఇంకా ఎలాంటి అధికారిక వివరాలు వెల్లడించలేదు. ప్రస్తుతం ముంబైలో ఈ చిత్ర షూటింగ్ జరుగుతుండగా, త్వరలోనే ఐశ్వర్య లక్ష్మి కూడా షూటింగ్‌లో పాల్గొనే అవకాశం ఉందని సమాచారం. ఆమె పాత్రకు సంబంధించిన మరిన్ని వివరాలు త్వరలో బయటకు వచ్చే అవకాశం ఉంది. ఇప్పటికే ఈ భారీ ప్రాజెక్టులో బాలీవుడ్ స్టార్ హీరోయిన్ దీపికా పదుకొణె నటిస్తున్నట్లు తెలుస్తోంది. ఆమెతో పాటు టాలెంటెడ్ నటి మృణాల్ ఠాకూర్, యంగ్ బ్యూటీ జాన్వీ కపూర్ కూడా సినిమాలో కీలక పాత్రల్లో కనిపించనున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. ఇలా ఒకే సినిమాలో పలువురు ప్రముఖ హీరోయిన్లు భాగం కావడం సినిమాపై అంచనాలను మరింత పెంచుతోంది. అయితే ఈ నటీనటుల పాత్రలపై చిత్రబృందం నుంచి పూర్తి స్థాయి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. 'రాకా' కథ మాఫియా నేపథ్యంలో సాగుతుందని ప్రచారం జరుగుతోంది. ఓ పవర్‌ఫుల్ డాన్ చుట్టూ తిరిగే ఈ కథలో అల్లు అర్జున్ అత్యంత స్టైలిష్, మాస్ అవతార్‌లో కనిపించనున్నారని టాక్. ముఖ్యంగా అట్లీ సినిమాల ప్రత్యేకతగా నిలిచే భారీ యాక్షన్ ఎపిసోడ్స్ ఈ చిత్రం లో ప్రధాన ఆకర్షణగా ఉంటాయని తెలుస్తోంది.

# 80 కోట్ల మార్క్ దాటిన ఇరుముడి

రవితేజ నటించిన తాజా చిత్రం 'ఇరుముడి' బ్లాక్‌బస్టర్ హిట్‌గా రికార్డులు సృష్టిస్తోంది. తమిళంలో ఈ సినిమాకు విశేష ఆదరణ లభిస్తోంది. ఈ నేపథ్యంలో తాజాగా చెన్నైలో జరిగిన ఈవెంట్‌లో రవితేజ మాట్లాడుతూ.. తన సినీ ప్రయాణం ఈ నగరంలోనే ప్రారంభమైందని తెలిపారు. 'ఇరుముడి'కి జీవీ ప్రకాశ్ హృదయంతో సమానం. ఎడిట్ రూమ్‌లో బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ (నేపథ్య సంగీతం) లేకుండా చూసినప్పుడే.. ఇది విజయం సాధిస్తుందని అర్థమైంది. క్లైమాక్స్ చూసిన తర్వాత థియేటర్‌లలో మగవారితో పాటు చిన్న పిల్లలు కూడా భావోద్వేగానికి గురవుతున్నారు. ఆ దృశ్యాలు నిజంగా హృదయాన్ని హత్తుకుంటున్నాయి' అని రవితేజ అన్నారు. ప్రియా భవానీ శంకర్ గొప్ప నటి అని ప్రశంసించారు. ఈ సినిమా తెలుగులో విజయం సాధించినట్లే.. తమిళంలోనూ కచ్చితంగా సూపర్ హిట్ అవుతుందని ధీమా వ్యక్తం చేశారు.'ఇరుముడి' చిత్రానికి ఓవర్సీస్‌లోనూ మంచి స్పందన వస్తోంది. నార్త్ అమెరికాలో వన్ మిలియన్ డాలర్ల గ్రాస్ మార్క్‌ను చేరుకుని రికార్డు సృష్టించింది. ఈ క్లబ్‌లో చేరిన రవితేజ మొదటి




చిత్రం ఇదే కావడం విశేషం. ఇక మూడు రోజుల్లోనే ఈ మూవీ ప్రపంచవ్యాప్తంగా రూ.80 కోట్లు వసూలు చేసినట్లు చిత్ర నిర్మాణ సంస్థ ప్రకటించింది.

# మహాకాళిలో శుక్రాచార్యుడి పాత్ర పరిచయం

బాలీవుడ్ నటుడు అక్షయ్ ఖన్నా శుక్రాచార్యుడిగా కనిపించనున్న చిత్రం 'మహాకాళి' సినిమాకు పూజ అపర్ణ కొల్లూరు దర్శకత్వం వహిస్తున్నారు. ఇందులో శుక్రాచార్యుడి పాత్రను పరిచయం చేస్తూ 'శుక్రాచార్య వార్ క్రై' అనే క్యాప్షన్‌తో ఓ పవర్‌ఫుల్ వీడియోను పంచుకున్నారు. ఇందులో శ్రియా రెడ్డి మహాకాళిగా నటించారు. వచ్చే ఏడాది జనవరి 8న ఈ సినిమా విడుదల కానున్నట్లు టీమ్ తెలిపింది. 'హను మాన్'తో పాన్ ఇండియా స్థాయిలో సంచలనం సృష్టించిన స్టార్ డైరెక్టర్ ప్రశాంత్ వర్మ.. తన సినిమాటిక్ యూనివర్స్ నుంచి మరో భారీ మైథలాజికల్ ప్రాజెక్ట్‌ను ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నారు. అదే 'మహాకాళి'. ఇప్పటికే విడుదలైన పోస్టర్లు, క్యారెక్టర్ లుక్స్ సినిమాపై భారీ అంచనాలు పెంచగా.. తాజాగా విడుదలైన గ్లింప్స్ ఆ హైప్‌ను మరింత పదింతలు చేసింది. భారతీయ సినీ పరిశ్రమలో అత్యంత ప్రతిష్టాత్మకంగా తెరకెక్కుతున్న ఫీమేల్ సూపర్ హీరో మైథలాజికల్ ఎపిక్‌గా 'మహాకాళి' రూపొందుతోంది. 'మహాకాళి' గ్లింప్స్‌తో గూస్‌బంప్స్.. శుక్రాచార్యుడి వార్ క్రైతో పాన్ ఇండియా సంచలనం! 'హను మాన్'తో పాన్ ఇండియా స్థాయిలో సంచలనం సృష్టించిన స్టార్ డైరెక్టర్ ప్రశాంత్ వర్మ.. తన సినిమాటిక్ యూనివర్స్ నుంచి మరో భారీ మైథలాజికల్ ప్రాజెక్ట్‌ను ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నారు. అదే 'మహాకాళి'. ఇప్పటికే విడుదలైన పోస్టర్లు, క్యారెక్టర్ లుక్స్ సినిమాపై భారీ అంచనాలు పెంచగా.. తాజాగా విడుదలైన గ్లింప్స్ ఆ హైప్‌ను మరింత పదింతలు చేసింది. భారతీయ సినీ పరిశ్రమలో అత్యంత ప్రతిష్టాత్మకంగా తెరకెక్కుతున్న ఫీమేల్ సూపర్ హీరో మైథలాజికల్ ఎపిక్‌గా 'మహాకాళి' రూపొందుతోంది. తాజాగా 'శుక్రాచార్య వార్ క్రై' పేరుతో విడుదల చేసిన వీడియో ఆద్యంతం గూస్‌బంప్స్ తెప్పించేలా ఉ




ంది. ఓ అమ్మవారి ఆలయంలో పసిబిడ్డను వదిలివేయడంతో గ్లింప్స్ ప్రారంభమవుతుంది. అక్కడి నుంచి కథ రాక్షసుల రాజగురువైన శుక్రాచార్యుడు చేసే భీకర తపస్సు, ఆయన ప్రతీకార సంకల్పం వైపు సాగుతుంది.క్షీరసాగర మథనం సమయంలో రాక్షసులకు అమృతం దక్కకుండా చేసి, రాక్షస జాతి వినాశనానికి కారణమైన శ్రీ మహావిష్ణువుపై శుక్రాచార్యుడు తీవ్ర ఆగ్రహంతో ఉన్నట్లు గ్లింప్స్‌లో చూపించారు. శుక్రాచార్యుడి పాత్రలో బాలీవుడ్ నటుడు అక్షయ్ ఖన్నా పవర్‌ఫుల్‌గా కనిపించారు. కేవలం 14 రోజుల్లో అసుర విజయ ఘోష సమస్త బ్రహ్మాండంలో ప్రతిధ్వనించేలా చేస్తానంటూ ఆయన చేసే ప్రతిజ్ఞ కథపై మరింత ఆసక్తిని పెంచుతోంది.

# వారణాసిపై మరో సంచలన వార్త

## వివిధ భాషల కోసం 1600 మంది డబ్బింగ్ ఆర్టిస్టులు



దర్శకధీరుడు ఎస్.ఎస్. రాజమౌళి, సూపర్ స్టార్ మహేష్ బాబు కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న భారీ అడ్వెంచర్ మూవీ 'వారణాసి' పై అంచనాలు రోజురోజుకూ పెరుగుతున్నాయి. దాదాపు రూ.1,400 కోట్ల భారీ బడ్జెట్‌తో రూపొందుతున్న ఈ సినిమాకు సంబంధించి తాజాగా ఓ ఆసక్తికరమైన విషయం బయటకు వచ్చింది.'వారణాసి'ని ప్రపంచవ్యాప్తంగా 120కి పైగా దేశాల్లో, 50కి పైగా అంతర్జాతీయ, ప్రాంతీయ భాషల్లో విడుదల చేసేందుకు మేకర్స్ సన్నాహాలు చేస్తున్నట్లు సమాచారం. అయితే ఇంత భారీ స్థాయిలో సినిమాను వివిధ భాషల్లోకి తీసుకెళ్లే విషయంలో రాజమౌళి ప్రత్యేకమైన విధానాన్ని ఎంచుకున్నారట. ప్రస్తుతం సినిమాల డబ్బింగ్ కోసం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, వాయిస్ క్లోనింగ్ వంటి టెక్నాలజీలను ఉపయోగించడం పెరుగుతోంది. అయితే 'వారణాసి' విషయంలో మాత్రం రాజమౌళి ఈ విధానానికి దూరంగా ఉండాలని నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది. నటీనటుల గొంతులోని సహజత్వం, భావోద్వేగాలు, డైలాగ్ డెలివరీలోని తీవ్రత ప్రతి భాషలోనూ ప్రేక్షకులకు సరిగ్గా చేరాలంటే స్థానిక ప్రొఫెషనల్ డబ్బింగ్ ఆర్టిస్టులే కీలకమని రాజమౌళి భావిస్తున్నారట. అందుకే ప్రపంచవ్యాప్తంగా దాదాపు 1600 మందికి పైగా డబ్బింగ్ ఆర్టిస్టులను రంగంలోకి దించుతున్నట్లు సమాచారం. ఆయా భాషలకు సంబంధించిన ఉచ్చారణ, స్థానిక యాస, సంస్కృతికి అనుగుణంగా డైలాగ్స్‌ను రికార్డ్ చేయనున్నారని తెలుస్తోంది. మహేష్ బాబు, ప్రియాంక చోప్రా వంటి ప్రధాన నటుల నటనలోని ఎమోషన్ ఏ భాషలో చూసినా ప్రేక్షకులకు సహజంగా అనిపించేలా ఈ డబ్బింగ్ ప్రక్రియను డిజైన్ చేస్తున్నారట. 50కి పైగా భాషల్లో ఇంత భారీ సంఖ్యలో డబ్బింగ్ ఆర్టిస్టులతో పనిచేయడం భారతీయ సినిమా స్థాయిలో అరుదైన ప్రయత్నంగా మారనుంది. వారణాసి కథాంశం కూడా అత్యంత ఆసక్తికరంగా ఉండబోతున్నట్లు తెలుస్తోంది. భూమిని ఢీకొట్టేందుకు దూసుకొస్తున్న ఓ భారీ ఉల్క వల్ల ఏర్పడే ప్రమాదం నుంచి వారణాసితో పాటు ప్రపంచాన్ని రక్షించే సాహసోపేతమైన కథతో ఈ సినిమా సాగుతుందని సమాచారం. మహేష్ బాబు ఇందులో 'రుద్ర' అనే పాత్రలో కనిపించనుండగా.. కథలో భాగంగా వివిధ కాలాల మధ్య ప్రయాణించే సాహసికుడిగా ఆయన పాత్ర ఉండబోతుందని టాక్. భారతీయ పురాణాలు, సనాతన సంస్కృతి అంశాలను ఆధునిక గ్లోబల్ అడ్వెంచర్ కథతో కలిపి రాజమౌళి ఈ సినిమాను తెరకెక్కిస్తున్నట్లు తెలుస్తోంది. 'వారణాసి' షూటింగ్ ఇప్పటికే హైదరాబాద్, ఒడిశా, ఆఫ్రికాలోని కెన్యా తదితర ప్రాంతాల్లో జరిగింది. అంతేకాదు.. అంటార్కిటికాలో షూటింగ్ జరుపుకున్న తొలి భారతీయ చిత్రంగా ఈ సినిమా ప్రత్యేక గుర్తింపు దక్కించుకుంది.

# విడుదలకు ముందే టాక్సిక్ రికార్డులు

యశ్ కథానాయకుడిగా గీతు మోహన్‌దాస్ దర్శకత్వంలో తెరకెక్కిన గ్యాంగ్‌స్టర్ యాక్షన్ డ్రామా 'టాక్సిక్: ఆగస్టు 26న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానున్న ఈ సినిమా అడ్వాన్స్ బుకింగ్స్‌లో సరికొత్త రికార్డులను సృష్టిస్తోంది. ఆగస్టు 21న ప్రారంభమైన బుకింగ్స్‌కు ప్రేక్షకుల నుంచి భారీ స్పందన లభిస్తుండటంతో.. విడుదలకు ముందే ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద కలెక్షన్ల వర్షం కురిపిస్తోంది. తాజా ట్రేడ్ వర్గాల సమాచారం ప్రకారం.. ఈ చిత్రం తొలి రోజు కోసం భారత్‌లో డైరెక్ట్ అడ్వాన్స్ బుకింగ్స్‌లో రూ.21.5 కోట్ల గ్రాస్ వసూలు చేసింది. ఇప్పటి వరకు 13,591 షోలకు గాను దాదాపు 5.55 లక్షల టికెట్లు అమ్ముడైనట్లు సమాచారం. ఇక హోల్డ్‌లో ఉంచిన సీట్లతో కలిపి చూస్తే ఈ మొత్తం ఏకంగా రూ.30.14 కోట్లు దాటాయని ట్రేడ్ వర్గాల చెబుతున్నాయి. ముఖ్యంగా హోమ్ స్టేట్ కర్ణాటకలో ఈ సినిమా బుకింగ్స్ అగ్రస్థానంలో కొనసాగుతు న్నాయి. అక్కడ ఇప్పటికే రూ.10 కోట్లకు పైగా వసూళ్లు నమోదైనట్లు వార్తలు వస్తున్నాయి. పాన్-ఇండియా స్థాయిలోనే కాకుండా ఓవర్సీస్‌లోనూ 'టాక్సిక్' మేనియా కనిపిస్తోంది. హిందీ బెల్ట్‌లో ఇప్పటికే రూ. 7.35 కోట్లకు పైగా బుకింగ్స్ జరగగా, నార్త్ అమెరికా (యూఎస్) ప్రీమియర్ బుకింగ్స్ ద్వారా 1.63 లక్షల డాలర్ల (రూ.1.56కోట్లు) వసూళ్లు వచ్చాయి.



# ఆత్మకథగా రజనీకాంత్ జీవిత ప్రయాణం..

## అధికారికంగా ప్రకటించిన కుమార్తె



అగ్ర కథానాయకుడు రజనీకాంత్ తన జీవిత ప్రయాణాన్ని ఆత్మకథ రూపంలో అభిమానులతో పంచుకోనున్నారు. తాజాగా ఈ విషయాన్ని ఆయన కుమార్తె, దర్శకురాలు సౌందర్య వెల్లడించారు. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో మాట్లాడిన ఆమె.. తాను కూడా ఆ పుస్తకం రాసే పనిలో పాల్గొన్నట్లు తెలిపారు. "నాన్న గారు తన ఆత్మకథ రాస్తున్నారు. ఆ పుస్తకాన్ని ఎలా రూపుదిద్దుతున్నారో నేను దగ్గర ఉండి చూశా. ఇది చాలా ఏళ్ల పాటు పాఠకులు మళ్లీ మళ్లీ చదివే పుస్తకంగా నిలుస్తుందని నమ్ముతున్నా. యోగి పరమహంస యోగానంద గారు రాసిన 'ఒక యోగి ఆత్మకథ' పుస్తకం తరతరాలకు ఎంత స్ఫూర్తినిస్తుందో మా నాన్నగారి కథ కూడా అలాగే ఉంటుంది. భారతీయ చిత్ర పరిశ్రమలో అతిపెద్ద నటులలో ఒకరిగా ఎదిగిన ఆయన ప్రయాణం సామాన్యమైంది కాదు. ఐదు దశాబ్దాలుగా ఆయన వ్యక్తిగత అనుభవాలు, వృత్తిపరమైన విజయాలు, అగ్రస్థానానికి చేరుకునేందుకు ఎదుర్కొన్న సవాళ్లు తదితర వివరాలన్నీ ఇందులో ఉండనున్నాయి" అని ఆమె పేర్కొన్నారు.

Printed, Published & Owned by JERIPOTHULA SAMPATH, Printed at SRI BALAJI, H.No. 4-4-85, Tilak road, District Karimnagar. 505 001 (T.S)Published at H.No. 3-6-307, Subhash Nagar, Karimnagar MDI: District, Karimnagar -505 001 (T.S) Editor: JERIPOTHULA SAMPATH, RNI NO. APTEL/2012/53127 CELL:9912758107, telanganavanil@gmail.com